నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 19-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 192 పేజీలు:6 వెల: రూ.1/-

మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ ప్రధాన ధ్యేయం : మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, ఏప్రిల్ 18: మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ ధ్యేయమని, మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ఇస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించి దేశంలోనే తెలంగాణ మహిళలు ఆదర్శంగా నిలువాలని మంత్రి పిలుపునిచ్చారు.

ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీలేని రుణాలు రూ.750 కోట్లు సీఎం కేసీఆర్ విడుదల చేశారన్నారు. ఇవి ఇప్పటికే మహిళల ఖాతాల్లో జమ అయ్యాయని, మిగతావి వచ్చే జూన్, జూలై మాసాల్లో విడుదల చేస్తారన్నారు. వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థిక ప్రయోజనం పొందుతారన్నారు. ప్రతీ మహిళ స్వశక్తితో ఎదిగేలా ఊతమివ్వడానికే వడ్డీలేని రుణాలు అందజేస్తునట్లు తెలిపారు. మహిళలు పొందిన రుణాలను అప్పులు కట్టుకోకుండా పెట్టుబడి కింద ఏదైనా యూనిట్ ప్రారంభించి జీవితంలో స్థిరపడాలన్నారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

రాష్ట్ర ఉమ్మడి ప్రవేశ పరీక్షలపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 18:రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో, ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉమ్మడి ప్రవేశ పరీక్షలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా యూనివర్సిటీల వీసీలు, ప్రవేశ పరీక్షల కన్వీనర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ప్రవేశ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కన్వీనర్లను, అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల లోకేషన్లను గుర్తించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. హాల్ టికెట్‌పై ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో నేటి నుంచిమళ్లీ కొవిడ్ బూస్టర్ డోస్ పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణలో రేపట్నుంచి మళ్లీ కొవిడ్ బూస్టర్ డోస్ పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

ప్రపంచవ్యాప్తంగా, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో బూస్టర్ డోస్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

టీకాల పంపిణీపై కేంద్రం చేతులెత్తేయడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది.

5 లక్షల కార్బేవ్యాక్స్ టీకా డోసులను ప్రజలకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. బుధవారం నుంచి రాష్ట్రంలోని అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో బూస్టర్ డోస్ పంపిణీ చేయనున్నారు.

మొదటి రెండు డోసులు కొవిషీల్డ్ లేదా కొవ్యాక్సిన్ తీసుకున్నా బూస్టర్ డోస్‌గా కార్బే వ్యాక్స్ తీసుకోవచ్చు అని వైద్యాధికారులు సూచించారు.

బీజేపీవి చేతలు తక్కువ.. ప్రచారం ఎక్కువ : మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 18:తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని మంత్రి హరీశ్ రావు అన్నారు. కేంద్రం ప్రారంభించిన ఎయిమ్స్‌లో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి లేదని విమర్శించారు. చౌటుప్పల్‌లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 2018లో యాదాద్రి జిల్లాకు ఎయిమ్స్‌ను కేటాయిస్తే నాలుగేళ్ల తర్వాత మోదీ వచ్చి శంకుస్థాపన చేశారని మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఒక్క ఎయిమ్స్ కేటాయించినందుకే బీజేపీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. చేతలు తక్కువ.. ప్రచారం ఎక్కువ అన్నట్లుగా బీజేపీ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది 8 వైద్య కళశాలలు ప్రారంభించిందని గుర్తు చేశారు. ఎయిమ్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని కేటాయించిందని పేర్కొన్నారు. వైద్యరంగంలో తెలంగాణ అద్భుతాలు సృష్టిస్తోందని మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనితీరును నీతిఆయోగ్ కూడా ప్రశంసించిందని తెలిపారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. ఫ్లోరైడ్ బాధితులకు ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 102 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరైడ్‌ను తరిమేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ప్రశంసించారు. ఈ నెలలోనే న్యూట్రీషియన్ కిట్ పథకాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సూర్యాపేట, నల్లగొండలో నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్ కాలేజీ మంజూరు చేశామన్నారు.

బీఆర్ఎస్ పాలనలో వైద్య విద్య బలోపేతమైందని మంత్రి హరీశ్ రావు పునరుద్ఘాటించారు. క్యాన్సర్ రోగుల కోసం కీమోథెరపీ సేవలు ప్రారంభించబోతున్నామని చెప్పారు. ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఒక్క ఏడాదిలో 10వేల పడకలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. వరంగల్ హెల్త్ సిటీ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. డిసెంబర్ నాటికి వరంగల్ హెల్త్ సిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్‌గా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తోందని.. ఇదే కాంగ్రెస్ పాలనకు బీఆర్ఎస్ పాలనకు తేడా అని స్పష్టం చేశారు.

12వ తరగతి గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న హిమాన్ష్..

-అభినందించిన సీఎం కేసీఆర్ దంపతులు

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఉన్నత చదువులు చదివి జీవితంలో మరింతగా ఎదగాలని, సమాజానికి గొప్పగా సేవ చేయాలని, 12వ తరగతి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న తమ మనుమడు హిమాన్ష్ రావును ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు అభినందించి, ఆశీర్వదించారు.

గచ్చిబౌలిలోని వోక్రిడ్జ్ ఇంటర్నేషన్ స్కూల్లో 12 క్లాస్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ స్కూల్లో చదివిన ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, మంత్రి కేటీఆర్ తనయుడు హిమాన్ష్ రావు తన 12వ క్లాస్ గ్రాడ్యేయేషన్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హిమాన్ష్ తాత, నానమ్మలు కేసీఆర్, శోభ దంపతులు, తల్లిదండ్రులు కేటీఆర్, శైలిమ, చెల్లి అలేఖ్యతో పాటు తదితర కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

విద్యనభ్యసిస్తూనే క్రీడలు, సాంస్కృతిక రంగం, సామాజిక సేవ తదితర రంగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీవిద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ప్రతిభా పురస్కారాలను అందజేసింది. ఇందులో భాగంగా హిమాన్ష్ రావు కమ్యూనిటీ యాక్టివిటీ సర్వీసెస్ (సీఏఎస్) విభాగంలో గొప్ప ప్రతిభను ప్రదర్శించినందుకు గాను వారి ప్రతిభను గుర్తించి, హిమాన్ష్‌కు సీఏఎస్ విభాగంలో ఎక్సలెన్స్ అవార్డును అందజేశారు.

అయితే గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న హిమాన్ష్ నేరుగా తన తాత వద్దకు వచ్చి ఆయన చేతుల్లో గ్రాడ్యుయేషన్ పట్టాను పెట్టి, పాదాలకు నమస్కరించారు. తాత ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్నతనం నుంచి తనచేతుల్లో పెరిగి నేడు పట్టభద్రుడిగా ఎదిగిన మనుమన్ని హృదయపూర్వకంగా అభినందించారు సీఎం కేసీఆర్. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనుమడిని సీఎం ఆశీర్వదించారు. మంత్రి కేటీఆర్, శైలిమ దంపతులు తమ కుమారుడు సాధించిన ప్రతిభానైపుణ్యాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హిమాన్ష్ అమ్మమ్మ, మేనమామలు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. హిమాన్ష్ రావుతో పాటు తన క్లాస్‌మేట్ ఆద్విత్ బిగాల కూడా గ్రాడ్యుయేషన్ పట్టాను పొందారు. బీఆర్ఎస్ ఎన్నారై సెల్ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల కుమారుడే ఆద్విత్ బిగాల. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ బిగాల కూడా పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో సమావేశ మందిరం కిక్కిరిసింది. విద్యార్థుల హర్షధ్వానాలతో ప్రాంగణం మార్మోగిపోయింది.

నేటి ధరల పెరుగుదలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలే కారణం : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 18: నేటి ధరల పెరుగుదలకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే కారణమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 53, 54వ డివిజన్లకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. సొంత స్థలాలు ఉన్న వారికి ఇండ్లు కట్టుకోవడానికి 'గృహలక్ష్మి' పథకం కింద ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని లేదన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలను.. ఇక్కడ అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటి వాళ్లవల్లే ఇవాళ అన్నిరకాల ధరలు పెరిగాయని మండిపడ్డారు. విభజన హామీలు కూడా నెరవేర్చని వారు విచిత్రంగా మాట్లాడుతున్నారు. అలాంటి వాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే పార్టీ శ్రేణులు అలాంటి వాదనలను తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లాంటి పార్టీ దేశంలోనే లేదన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఏ కారణం చేతనైనా కార్యకర్త చనిపోతే, రూ.2లక్షలు చెక్కును అందచేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. 80లక్షల సైనికులుగా గల కార్యకర్తలు, మంచి సమర్థవంతమైన, అనుభవంగల, యువ నాయకత్వం మన బలమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. మంత్రి ఎర్రబెల్లి నాయకత్వంలో పల్లెలు బాగుపడ్డాయని, అవార్డులు వస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జీవవైవిధ్యంలో గణనీయమైన వృద్ధిని సాధించిన హైదరాబాద్ : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 18:హైదరాబాద్ మహానగరం జీవవైవిధ్యంలో గణనీయమైన వృద్ధిని సాధించిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం, పట్టణ ప్రకృతి వనాలు, నీటి వనరులు, అడవుల సంరక్షణ వంటి కార్యక్రమాలతో జీవవైవిధ్యానికి బాసటగా నిలిచాయని కేటీఆర్ తెలిపారు. మంగళవారం నానక్‌రాంగూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయంలో హైదరాబాద్ నగర జీవవైవిధ్యాన్ని ఆవిష్కరించే నివేదికను (సిటి బయోడైవర్సిటీ ఇండెక్స్)ను కేటీఆర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. నగరం కోసం ప్రత్యేకంగా బయోడైవర్సిటీ ఇండెక్స్ నివేదికను తయారు చేసిన ఏకైక భారతదేశ నగరంగా హైదరాబాద్ ఘనత సాధించింది. గతంలో ఒకసారి 2012లో (సీఓపీ 11వ సమావేశం) సందర్భంగా హైదరాబాద్, 2017లో కోల్‌కతా ఒకసారి నగర జీవవైవిధ్య సూచిని రూపొందించాయి. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా బయోడైవర్సిటీ ఇండెక్స్‌ను తిరిగి రెండోసారి రూపొందించిన తాజా నగరంగా హైదరాబాద్ రికార్డులకు ఎక్కిందన్నారు. నగరంలో ఉన్న జీవవైవిధ్య పర్యవేక్షణ, పరిరక్షణ, అభివృద్ధికి ఈ బయోడైవర్సిటీ ఇండెక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, బయోడైవర్సిటీ రంగంలో సింగపూర్ చేసిన భాగస్వామ్యానికి గుర్తింపుగా దీన్ని సింగపూర్ ఇండెక్స్ పేరుతో పిలుస్తున్నారని అన్నారు.

అమెరికాలో మెరిసిన హైదరాబాద్ మార్షల్ ఆర్ట్స్ టీం.. అభినందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 18:అమెరికాలో జరిగిన ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ పోకో మార్షల్ ఆర్ట్స్ టీమ్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆ నలుగురు క్రీడాకారులను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు క్రీడల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభను కనబరుస్తూ పథకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని కొనియాడారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో, 18 వేల క్రీడా ప్రాంగణాలను నిర్మించామని తెలిపారు. క్రీడలలో అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన క్రీడాకారులకు విలువైన ప్రాంతాలలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలను, నగదు ప్రోత్సాహకాలను అందిస్తుందని మంత్రి చెప్పారు.

పథకాలు సాధించిన క్రీడాకారులు వీరే..

65 కేజీల విభాగంలో సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ గోల్డ్ మెడల్, 60 కేజీల విభాగంలో మహమ్మద్ పతే అలీ గోల్డ్ మెడల్,

55 కేజీల విభాగంలో సహెద ఫరీద సుల్తానా రజతం, 57 కేజీల విభాగంలో సహెద సుల్తానా కాంస్య పతకాలను సాధించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోచ్, పోకో అకాడమీ డైరెక్టర్ మాస్టర్ సయ్యద్ ఇష్టేక్వార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో రిజర్వేషన్లను అందిస్తున్నామన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు

ప్రముఖ చిత్రకారుడు బాలి కన్నుమూత

హైదరాబాద్, ఏప్రిల్ 18: ప్రముఖ చిత్రకారుడు, కార్టూనిస్ట్ బాలి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం విశాఖపట్నంలో తుదిశ్వాస విడిచారు. మంగళవారం వైజాగ్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాలి అసలు పేరు మేడిశెట్టి శంకరరావు. 1941 సెప్టెంబర్ 29న అనకాపల్లిలో జన్మించారు. అక్కడే ఆయన విద్యాభ్యాసం పూర్తయింది. చిన్నతనం నుంచి బాలికి చిత్రలేఖనంపై ఆసక్తి ఉండేది. ఇంటి ముందు వాళ్ల అక్క వేసే ముగ్గులను చూసి డ్రాయింగ్స్ వేయడం మొదలుపెట్టారు. సొంతంగానే చిత్రలేఖనంలో ప్రావీణ్యం సాధించాడు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత హైదరాబాద్‌లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా చేరారు. కానీ చిత్రలేఖనంపై మక్కువతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేశారు.

1970ల్లో అప్‌కమింగ్ ఆర్టిస్టుల కోసం ఆంధ్రపత్రిక నిర్వహించిన పోటీల్లో వరుసగా మూడుసార్లు బహుమతి గెలుచుకున్నారు. 1974లో ఈనాడు న్యూస్ పేపర్‌లో విశాఖపట్నం ఎడిషన్‌లో కార్టూనిస్ట్‌గా చేరారు. 1976లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో స్టాఫ్ ఆర్టిస్ట్‌గా చేరిన తర్వాత ఆయన కెరీర్ ఊపందుకుంది. ఆయనలోని ప్రతిభను చూసిన అప్పటి ఆంధ్రజ్యోతి ఎడిటర్ పురాణం సుబ్రహ్మణ్య శర్మ.. మేడిశెట్టి శంకరరావు పేరును బాలిగా మార్చారు. ఆ సమయంలోనే వేలాది కథలకు బొమ్మలను గీశారు. నవలలకు ముఖ చిత్రాలు వేశారు.

కేసీఆర్ పాలనలో అన్ని మతాలకు సమప్రాధాన్యం : మంత్రి మహముద్ అలీ

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 18: దేశంలోనే నంబర్ వన్ సీఎంగా కేసీఆర్ నిలిచారని, అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. నిర్మల్ పట్టణ శివారులో రూ.5.35 కోట్లతో కొత్తగా నిర్మించిన ఈద్గాను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించారు.

నిర్మల్‌కు చేరుకున్న హోంమంత్రి మహమూద్ అలీ సోఫీనగర్‌లోని మసీద్‌ను సందర్శించారు. అనంతరం విశ్రాంతి భవనంలో హోంమంత్రి మహమూద్ అలీకి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించారు.

ఈద్గాలో ఏర్పాటు చేసిన సమావేశంలో హోం మంత్రి మాట్లాడారు. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమం తెలంగాణలో సాక్షాత్కరమవుతున్నదన్నారు. అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తూ, సీఎం కేసీఆర్ పాలనసందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అడ్డుకునేందుకు కుట్రలకు తెరతీశాయని మండిపడ్డారు. ఎనిమిదేళ్లలో తెలంగాణ ఎంతో గణనీయ మార్పు సాధించిందని స్పష్టం చేశారు. కేంద్రం అందిస్తున్న అవార్డులే ఇందుకు నిదర్శనమని మహముద్ అలీ చెప్పారు.

హైదరాబాద్‌లో కూడా ఇలాంటి ఈద్గా లేదు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్‌లో పదెకరాల్లో ఈద్గా నిర్మించామని, హైదరాబాద్‌లో కూడా ఇలాంటిది లేదన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని, నక్సలిజం పూర్తిగా అంతమైందన్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు కూడా తెలంగాణ తరహా అభివృద్ధిని కోరుకుంటున్నాయని, అందుకే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. కాగా, నిర్మల్ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో రూ. 5 లక్షల చెక్కును మహమూద్ అలీ మంగళవారం ఫారెన్స్ అతిథి గృహంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు.

నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ ఘనుడార్యభట్టు పేరున
మనదైన ఉపగ్రహమును మన ఇస్రోలో
చినుచిత్రులాకి పంపిన
దినమున శుభమబ్బుగనును దెలుగున్నవనిన్॥

ఏప్రిల్ 19న మొదటిసారి 'ఇస్రో' ద్వారా మన ఉపగ్రహం 'ఆర్యభట్ట' అంతరిక్షంలోనికి పంపబడింది.)

-రాధశ్రీ

సెల్:9494481210

అర్థం కాని తెగుళ్లతో మరణం అంచున వేప చెట్లు..!

దేశవ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, గోవా, కేరళ లాంటి పలు రాష్ట్రాల్లోని వేల, లక్షల కొద్ది వేప చెట్ల ఆకులు, శాఖలు ఎండిపోతూ చివరికి చెట్టు కూడా మరణం అంచున ఉన్నట్లు పర్యావరణ ప్రేమికులు, పౌరసమాజం భయపడుతున్నది. వేప చెట్లకు "డైబ్యాక్" అనబడే ఫంగల్ (శిలీంద్ర) వ్యాధి సోకడంతో ఈ దుస్థితి ఏర్పడింది. వైరస్ బారిన పడుతున్న కారణంగా కూడా వేప చెట్లు ఎండిపోతున్నాయని అంటున్నారు. దశాబ్దాలుగా రహదారులు, పొలాలు, బంజరు భూములు, పంట చేల గట్లు, జనావాసాల్లో జీవరాశులకు ఆవాసాలుగా నిలుస్తూ, మానవాళికి నీడనిస్తూ, గాలిని శుద్ధి చేస్తూ ఎనలేని అదృశ్య, పరోక్ష, ప్రత్యక్ష మేలును చేస్తున్న అతి పురాతన వేప వృక్ష సంపద నేడు ఉనికిని కోల్పోయే ప్రమాదపు అంచున నిలబడడం చూస్తున్నాం. వరంగల్, హైదరాబాదు, కరీంనగరం, మహబూబ్‌నగర్, గద్వాల్, జగిత్యాల లాంటి పలు జిల్లాల్లోని అతి పెద్ద వేప చెట్ల కొమ్మలు అకారణంగా ఎండిపోవడాన్ని చూసిన జనులు మనస్తాపానికి కూడా లోను కావడం మన అనుభవంలోకి వస్తున్నది. వేప చెట్లకు 'డైబ్యాక్ తెగులు' సోకిందని కొందరు, 'టి మస్కిటో బగ్' సోకిందని కొందరు నిపుణులు చెబుతున్నారని మరిచి పోరాదు. తెగులు సోకిన కొమ్మలను నరికివేయడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని, శిలీంధ్ర నాశనులైన పురుగు మందులు పిచికారీ చేయడంతో వ్యాధి వ్యాప్తి తగ్గించ వచ్చని తెలుపుతున్నారు.

సర్వరోగ నివారిణి వేప:

అత్యంత ఉత్తమ ఔషధ వృక్షంగా పేరొందినా వేప చెట్టు జీవరాశులకు ఎనలేని అమూల్య సేవలను అందిస్తున్నాయి. గాలిని శుద్ధి చేయడం, జీవులకు నీడను ఇవ్వడం, పలు జీవులకు ఆవాసంగా మారడం, జీవ వైవిధ్యానికి దోహదపడడం లాంటి పలు ప్రయోజనాలతో పాటు వేప కొమ్మలు, బెరడు, గింజలు, వేప పండ్లు, వేప కలప లాంటి భాగాలు మానవాళి సంక్షేమానికి సేవలను అందిస్తూనే ఉన్నాయి. సహజ క్రిమికీటకనాశని (పెస్టిసైడ్)గా ఉపయోగపడుతున్న వేప చెట్లకు గత కొన్ని ఏండ్లుగా శిలీంద్ర వ్యాధి సోకి ఎండి పోతున్నాయి. వృక్షశాస్త్ర భాషలో 'ఫొమోప్సిస్ అజాడిరాచ్ట' అనబడే ఫంగల్ డిసీజ్‌తో వేప చెట్లు మరణిస్తున్నాయి. అతిగా తేమ, వాతావరణ మార్పులు కూడా వేప చెట్లకు ఫంగల్ వ్యాధి త్వరగా సోకడానికి కారణం అవుతూనే అతి వయస్సుగల పెద్ద వేప చెట్లు ఎండిపోవడం కూడా జరుగుతున్నది. చెట్టు ఆకులకు రంధ్రాలు కావడం, ఆకులు ఎండిపోవడం చూస్తున్నాం. రెండు దశాబ్దాలుగా ఇలాంటి ఫంగల్ వ్యాధి కనబడుతున్నప్పటికీ మన తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల 'డైబ్యాక్ ఇన్‌ఫెక్షన్' తీవ్ర రూపం దాల్చడంతో పాటు 'లొరాంథస్' అనబడే పరాన్న మె?క్కలు వేప చెట్ల కాండాలపై పెరుగుతూ వేప చెట్టు నుంచి పోషకాలను లాగేస్తూ వేప చెట్ల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

వేప చెట్లకు తెగులు:

నిపుణుల అభిప్రాయం ప్రకారం వేప చెట్లకు తట్టుకునే తత్వం అధికంగా ఉండడంతో వ్యాధి సోకి కొమ్మలు ఎండిపోయినా చెట్లు తిరిగి చిగురిస్తాయని వివరిస్తున్నారు. ఈ వ్యాధి సోకిన వేప చెట్ల పండ్ల, వేప పిండి, వేప నూనెల దిగుబడి తగ్గిపోతూ వాటిపై ఆధారపడుతున్న కుటుంబాల ఆదాయానికి కూడా తీవ్ర గండి కొడుతున్నాయి. చిగుర్ల నుంచి మొదలై నిలువునా ఎండిపోతున్న వేప చెట్ల పూత, కాయలు కుళ్లి పోవడం జరుగుతున్నది. మొగ్గలు, చిగుర్లు, లేత కొమ్మలు, ఆకులు ఎర్రగా మారి రాలిపోతున్నాయి. పరిమితంగా సోకిన చెట్లు మళ్లీ వర్షాకాలంలో చిగురిస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. 'టీ మస్కిటో బగ్' సోకిన చెట్ల నుంచి రసం పీల్చుతూ వేర్లతో సహా ఎండిపోయే ప్రమాదం కూడా ఉంటుందని తెలుస్తున్నది.

బహుళ ప్రయోజన వేప చెట్టు:

పరమ పవిత్రంగా భావిస్తున్న వేప చెట్టు అనాదిగా సర్వరోగ నివారిణి లేదా ఆరోగ్య సంజీవని ఔషధంగా నిలవడం జరుగుతున్నది. ఈ దుస్థితి వల్ల కర్షకులు, గ్రామీణ జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర వ్యాధి పట్ల పూర్తి స్థాయి పరిశోధనలు జరగాలని, సమస్యను అధిగమించడానికి త్వరగా ఓ పరిష్కారం రావాలని కోరుకుందాం. బహుళ ప్రయోజనాలు కలిగిన వేప చెట్లు ఔషధాల తయారీలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. గోరింటాకు నీటిని పిచికారీ చేయడం, తగు పెస్టిసైడ్లను వాడడంతో వేప చెట్ల హరిత సంపదను కాపాడుకుందాం. 'మెలియేసి' కుటుంబం, 'అజడిరాచ్ట' అనే జాతికి చెందిన వేప చెట్టు శాస్త్రీయ నామం 'అజడిరాచ్ట ఇండికా' అని గుర్తుంచుకోవాలి. వేప చెట్టును లక్ష్మి దేవిగా, ఉగాది పండుగ నాడు వేప పూతతో పచ్చడి చేసుకొని సేవించడం, వేప పుల్లలతో పళ్లు తోముకోవడం, వేప నూనెతో సబ్బుల తయారీ, క్రిమిసంహారిని, షాంపూలు, క్రీమ్‌లు, పర్ఫీచర్‌కు కలప, అమ్మారు సోకినపుడు వేపాకులపై పడుకోబెట్టడం లాంటి పలు ప్రయోజనాలను కలిగి ఉన్నది.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మే 1 నుండి వేసవి క్రీడా శిబిరాలు.....!

సంగారెడ్డి, ఏప్రిల్ 17 (నేటి నిజం ప్రతినిధి) రాష్ట్ర క్రీడా శాఖ ఆదేశాల మేరకు మే 01 నుండి 31 వ తేదీ వరకు నెల రోజులపాటు వేసవి క్రీడా శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి రామచందర్ రావు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడా క్యాంపులకు సంబంధించి క్రీడా సామాగ్రి, గౌరవ వేతనం ఇస్తారని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా క్యాంపులకు క్రీడాకారుల వద్ద కోచింగ్ ఫీజు వసూలు చేసి ,నిర్వహణ వ్యయం భరించాల్సి ఉంటుందని తెలిపారు.

క్రీడాంశాలలో ప్రతిభ గల సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారులు, పి ఈ టి లు, ఫిజికల్ డైరెక్టర్లు క్రీడా శిబిరాలు నిర్వహించేందుకు తమ పూర్తి వివరాలతో ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అర్హత ఆసక్తిగల వారు ఆన్లైన్ లో టఎబనీబజీనిణజీవటటఎఏ

ణఎజీతిశ్రీ.ఇనీఎ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రీడా శిబిరాలు ఉదయం 6 నుండి 9 వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు నిర్వహించాలని సూచించారు.

మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని రెండవ అంతస్తులో గల జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో నేరుగా గాని, ఫోన్ నెంబర్ 08455-274344 లో సంప్రదించవచ్చని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి...!

–జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

సంగారెడ్డి,ఏప్రిల్ 18 (నేటి నిజం ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు

త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు.

సోమవారం జిల్లా నలు మూలల నుండి వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజల నుండి ఆయన వినతులను స్వీకరించారు.

భూ సమస్యల పరిష్కారానికి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, ఉపాధి కల్పనకు, దివ్యాంగుల ఉపకరణాలు,బ్యాటరీ సైకిల్ కోసం, తదితరాలపై (32) దరఖాస్తులు వచ్చాయని, అందులోరెవెన్యూ శాఖకు సంబంధించి (17) అర్జీలు అందగా, గ్రామీణ అభివృద్ధి సంస్థ , ఐ సి డి ఎస్,హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించి (15) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 20వ తేదీన గ్లోబల్ బౌద్ధశిఖరాగ్ర సదస్సు ప్రారంభ సమావేశంలో ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 ఏప్రిల్ 20న ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని హోటల్ అశోక్ లో జరిగే గ్లోబల్ బౌద్ధ శిఖరాగ్ర సదస్సు ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తారు.

అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచ బౌద్ధ సదస్సు ఇతివృత్తం "సమకాలీన సవాళ్లకు ప్రతిస్పందనలు ? అభ్యాసం కోసం తత్వశాస్త్రం ".

బౌద్ధ, సార్వజనీన సమస్యలపై ప్రపంచ బౌద్ధ ధర్మ నాయకత్వాన్ని, పండితులను నిమగ్నం చేయడానికి, వాటిని సమిష్టిగా పరిష్కరించడానికి విధానపరమైన సూచనలను అందించడానికి ఈ శిఖరాగ్ర సమావేశం ఒక ప్రయత్నం. ఈ శిఖరాగ్ర సమావేశంలో చర్చల ద్వారా సమకాలీన పరిస్థితులలో బుద్ధ ధర్మం యొక్క ప్రాథమిక విలువలు ఏ విధంగా ప్రేరణను, మార్గదర్శకత్వాన్ని అందించగలవో అన్వేషిస్తుంది.

ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పండితులు, సంఘ నాయకులు, ధర్మసాధకులు పాల్గొంటారు, వారు ప్రపంచ సమస్యలపై చర్చిస్తారు, విశ్వజనీన విలువలపై ఆధారపడిన బుద్ధ ధర్మంలో సమాధానాలను అన్వేషిస్తారు. చర్చలు నాలుగు అంశాల క్రింద జరుగుతాయి: బుద్ధ ధర్మం మరియు శాంతి; బుద్ధ ధర్మం: పర్యావరణ సంక్షోభం, ఆరోగ్యం మరియు స్థిరత్వం; నలంద బౌద్ధ సంప్రదాయం పరిరక్షణ; బుద్ధ ధమ్మ తీర్థయాత్ర, జీవన వారసత్వం మరియు బుద్ధ అవశేషాలు: దక్షిణ, ఆగ్నేయ మరియు తూర్పు ఆసియాలోని దేశాలకు భారతదేశం యొక్క శతాబ్దాల నాటి సాంస్కృతిక సంబంధాలకు స్థిరమైన పునాది.

పిఎంజెజెబివై, పిఎంఎస్ బివై భీమా పథకాలలో అర్హులందరూ నమోదు కావాలి.....!

– అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

సంగారెడ్డి,ఏప్రిల్ 18(నేటి నిజం ప్రతినిధి) ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలలో అర్హులందరూ నమోదయ్యేలా ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు.

సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పంచాయితీ, గ్రామీణ అభివృద్ధి అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో గ్రామపంచాయతీ స్థాయిలో పిఎంజెజెబివై మరియు పిఎంఎస్బివై నమోదుకు ప్రత్యేక శిబిరాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంనకు 18 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సులు అర్హులని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ కలిగిన వారందరూ సంవత్సర భీమా ప్రీమియం రూ. 436/- లు చెల్లించాలన్నారు.

ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంనకు 18 నుండి 70 సంవత్సరాల వయస్సు వారందరూ అర్హులని, సంవత్సర భీమా ప్రీమియం 20/-రూపాయలని తెలిపారు.

ఇట్టి బీమా పథకాలకు ఇన్సూరెన్స్ కాలపరిమితి(జూన్ 1 నుండి మే 31వరకు) ఒక సంవత్సరమని తెలిపారు.

ప్రమాదవశాత్తు మరణించిన లేదా శాశ్వత,పాక్షికంగా వికలాంగత్వం కలిగిన ఇట్టి బీమా వర్తిస్తుందని తెలిపారు.

ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రెండు లక్షల రూపాయలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే ఒక లక్ష రూపాయల భీమా లభిస్తుందని తెలిపారు.

జిల్లాలో గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేయాలని సూచించారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి బ్యాంక్ మేనేజర్ కోఆర్డినేషన్తో ఖరారు చేసిన తేదీలలో క్యాంపులను నిర్వహించి అర్హులైన వారందరినీ ఆయా పథకాలలో నమోదు చేయించాలని సూచించారు. గ్రామ సర్పంచితో సహా ఇతర ప్రజాప్రతినిధులందరికి క్యాంపు వివరాలు తెలియచేయాలన్నారు.

క్యాంప్ నిర్వహణకు రెండు రోజుల ముందుగా గ్రామాల్లో టాం టాం వేయించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని పంచాయితీ అధికారికి సూచించారు.

ప్రతి గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలను చైతన్య పరిచి, ఆయా జన సురక్ష పథకాలలో నమోదయ్యేలా చూడాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి సూచించారు.

బ్యాంకు వారీగా వివరాలను ప్రతివారం తీసుకోవాలని ఎల్ డిఎం కు సూచించారు. ఈ పథకాలు ప్రతి గ్రామంలో వంద శాతం కావాలని తెలిపారు.

ఈ సమావేశంలోఎల్ డి ఎం గోపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఇంచార్జ్ పంచాయితీ అధికారి పాల్గొన్నారు.

శివారు భూములకూ సాగునీరు చేరాలి : జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు

అమరావతి, ఏప్రిల్ 18: శివారు భూములకు కూడా సాగునీరు అందేవిధంగా, సాగునీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సాగునీటి కాలువల అభివృద్ధి పనులపై ఛైర్‌పర్సన్ తన ఛాంబర్‌లో మంగళవారం సమీక్షించారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు అందించేందుకు కృషి చేయాలని జడ్పీ ఛైర్మన్ కోరారు. తోటపల్లి, గడిగెడ్డ, ఆండ్ర, తాటిపూడి, తారకరామ తీర్థసాగర్ కాలువ పనుల ప్రగతిని తెలుసుకున్నారు. సాగునీటి కాలువలు ఉన్నచోట, ఈ కాలువ పనులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాలువలు లేనిచోట మేజర్, మైనర్ చెరువు పనులను, ఫీడర్ కెనాల్ పనులను చేపట్టాలని సూచించారు. కాలువలు, చెరువుల్లో జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులను చేపట్టాలన్నారు. పనులు నిర్వహించేందుకు ఇదే తగిన సమయమని, ఈ మూడు నెలల్లోనే అత్యంత వేగంగా పనులు నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్, ఉపాధి హామీ అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి, వర్షాలు ప్రారంభమయ్యేలోగా పనులను పూర్తి చేయాలని చెప్పారు. కాలువల్లో చెత్త వేయకుండా చూడాలని, ఇప్పటికే కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి డిప్యుటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా, ఇరిగేషన్ ఈఈ రామచంద్రరావు, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఉపాధి హామీ ఎపిడిలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యం ఘనంగ ఇఫ్తార్ విందు..!!

సంగారెడ్డి ఎప్రిల్ 18 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి పట్టణం లోని మిలాఢ్ మైదానం లో సోమవారము సాయంత్రము స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీ నాయకులతో, శ్రేణులతో ఘనంగ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సంధ్యంగా అయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆ భగవంతుడిని నేను ఎప్పుడు ఇలాగే ఇఫ్తార్ దావత్ ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రె సంగారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఇఫ్తార్ దావత్ లకు వెళ్ళాను కానీ ఇలాంటి ఆరెంజమెంట్స్ ఎక్కడ చూడలేదని అభినందించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మరో ఇఫ్తార్ దావత్ కి మమ్మల్ని పిలవాలి కొరారు.

ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి లో జరుగుతున్న ఇఫ్తార్ దావత్ లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ మొదలుకుని ఇక్కడ ఉన్న నాయకుల వరకు అందరు మైనారిటీ లకు తోడుగా నిలిచాము. మేము మిగితా నాయకులలా కాదని , మైనారిటీ లకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ లు నాదీమ్ జావీద్, రోహిత్ చౌదరి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ పీసీసీ అధ్యక్షులు విహెచ్, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, టిపిసిసి కార్యదర్శి సంజీవ్ రెడ్డి, ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్, గాలి అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఫిషరీ సెల్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జనరల్ సెక్రటరీ జగదీష్, కౌన్సిలర్ షఫీ , పార్టి నాయకులు చేర్యాల ఆంజనేయులు, సునిల్ కుమార్, బుచ్చి రాములు , ముస్లిం సోదరులు , పార్టీ శ్రేణులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి ఆహ్వానం అందకపోవడం చర్చనీయాంశం అయ్యింది.

దేశంలో పలు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలు

–జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఆంధ్రప్రదేశ్ సహా దేశంలో పలు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ కు చేరుకున్నాయి. మండే ఎండలతోపాటు వారం రోజులపాటు పలు రాష్ట్రాల్లోవేడిగాలులు వీస్తాయని భారత వాతావరణశాఖ మంగళవారం హెచ్చరించింది. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను వారం రోజుల పాటు మూసివేయాలని ఆదేశించారు. గంగానది, పశ్చిమ బెంగాల్ బీహార్‌లో నాలుగు రోజుల పాటు వేడి తరంగాలు వీచవచ్చునని ఐఎండీ తెలిపింది. ఏప్రిల్ 18,19 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో హీట్ వేవ్ పరిస్థితులు నెలకొంటాయని ఐఎండీ అంచనా వేసింది. సిక్కిం, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో రానున్న రెండు మూడు రోజుల్లో వేడిగాలులు వీచవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో వడ గాలులు వీచవచ్చు...

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణ కోస్తా ప్రాంతాల్లో కూడా బుధవారం వరకు వేడిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు హీట్ వేవ్ హెచ్చరికలను శాస్త్రవేత్తలు జారీ చేశారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలో మంగళవారం 38 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

మహారాష్ట్రలో వడదెబ్బకు 11 మంది మృతి

మహారాష్ట్ర ఈవెంట్‌లో 11 మంది వడదెబ్బతో మరణించారు.ఢిల్లీ, పంజాబ్, హర్యానాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.ఢిల్లీలో, హీట్ వేవ్ పరిస్థితులు వరుసగా రెండవ రోజు కొనసాగాయి. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో గరిష్ట ఉష్ణోగ్రత 40.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది, ఇది సాధారణం కంటే నాలుగు డిగ్రీలు ఎక్కువ. దేశ రాజధానిలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదవడం ఇది వరుసగా మూడో రోజు.పంజాబ్, హర్యానాలలో కూడా వేడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.హర్యానాలో, హిస్సార్‌లో 41.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో వేడిగాలులు వ్యాపించాయి.రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చండీగఢ్‌లో అత్యధికంగా 40 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.రాజస్థాన్‌లోని చురులో అత్యధికంగా 42.2 డిగ్రీల సెల్సియస్, బన్స్వారాలో 42.1 డిగ్రీలు, కరౌలీలో 41.4 డిగ్రీలు, అల్వార్‌లో 41.9 డిగ్రీలు, కోటాలో 41.2 డిగ్రీలు, పిలానీలో 41.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణి

మెదక్, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి):జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణి ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరిగేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. ఇందుకు సంబంధించి మండల అధికారులతో బుధవారం మండల స్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయవలసినదిగా మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూల్, కడప తో పాటు కర్ణాటక లోని రెండు జిల్లాలలో గొర్రెలు కొనుగోలు చేసి లబ్దిదారులకు పంపిణి చేయడానికి ప్రభుత్వం నుండి ఆదేశాలొచ్చాయని అన్నారు. లబ్దిదారులకు అవగాహన విషయమై తహసీల్దార్లు, ఎంపిడిఓ, ఎంపిఒ , పశు సంవర్ధక అధికారులు, బ్యాంకు మేనేజర్లు, గొర్రెకాపరుల సంఘాలు, జెడ్పిటిసి,ఎంపీపీ లు తదితరులతో బుధవారం సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేకాధికారులు సూచించారు. తమ వద్ద గ్రామ వారీగా లబ్దిదారుల జాబితా తో పాటు, వాటాధనం చెల్లించని లబ్దిదారుల జాబితాలు సిద్ధంగా ఉంచుకొని చెక్ లిస్ట్ ప్రకారం అవగాహన కార్యక్రమాల ఏర్పాటుపై సిద్ధంగా ఉండాలని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం లేని లబ్దిదారులకు వెంటనే జారీ చేసేలా మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. లబ్దిదారులకు ఓరియెంటేషన్ కార్యక్రమంపై మండల వారీగా షెడ్యూల్ ఇస్తామని ఆ ప్రకారం గ్రామ కార్యదర్శులు, సర్పంచుల ద్వారా గ్రామాలలో టామ్ టామ్ వేయడంతో తో ప్రతి లబ్దిదారునికి ఫోన్ ద్వారా సమాచారమందించాలన్నారు. ఆ రోజు గ్రామ వారీగా కౌంటర్ లు ఏర్పాటు చేసి లబ్దిదారుల నుండి ఆధార్, కుల ధ్రువీకరణ, బ్యాంకు పాస్ బుక్, నామిని వివరాలు సేకరించి పరిశీలించి ఈ-లాబ్ లో పొందుపరచాలన్నారు. లబ్దిదారుడు తన వాటాగా చెల్లించవలసిన 43,750 రూపాయలకు గాను తమ బ్యాంకు ఖాతాలో వెంటనే 50 వేలు డిపాజిట్ చేయాలని, అవగాహన కార్యక్రమం రోజు బ్యాంకు వారి సహకారంతో ఆర్.టి.జి.ఎస్.పద్ధతిలో వర్చువల్ ఐ.డి. ద్వారా జిల్లా కలెక్టర్ ఖాతాకు బదిలీ చేయాలని సూచించారు. పాతబాకీల క్రింద లబ్దిదారుడు కట్టిన 50 వేల రూపాయలను సర్దుబాటు చేసుకోకుండా, ఇతర ఖర్చులకు తగ్గించకుండా, ఎటువంటి నిబంధనలు పెట్టకుండా బ్రాంచి మేనేజర్లకు తగు ఆదేశాలివ్వాలని, లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. లబ్దిదారుడు తమ వాటా దనం చెల్లించిన అనంతరం వారిని వెంట తీసుకెళ్లి నాణ్యమైన 20 గొర్రెలు, ఒక పొట్టేలు కొనుగోలు చేస్తామని అన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్‌లకు మంచి స్పందన

మెదక్, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని ఆరు ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ లకు మంచి స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ఎల్దుర్తిలోని ఆరోగ్య మహిళా కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాలకు జిల్లాలో మహిళల నుండి మంచి స్పందన లభిస్తున్నదని, ఇట్టి కేంద్రాలను చక్కగా వినియోగించుకుంటున్నారని అన్నారు. ఎపిఎంలు ,మహిళా సంఘాలు,ఆశా కార్యకర్తలు, ఎ ఎన్ యం లు ద్వారా మహిళలు ఇట్టి క్లినిక్ ను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఇక్కడ పిహెచ్ సి డాక్టర్ మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ రికార్డులను కూడా సక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు . పూర్తిగా మహిళా సిబ్బందితో నడిచే ఇట్టి క్లినిక్ లలో అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలో జిల్లాలో మరో 8 ప్రాంతాలలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని ఇందుకు సంబందించిన సిబ్బంది హైదరాబాద్ లో శిక్షణ పొందుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మాట్లాడుతూ జిల్లాలో 406 కొనుగ

'ఏవిజిసి డ్రాఫ్ట్ విధానాలపై జాతీయ వర్క్‌షాప్ మరియు కన్సల్టేషన్' నిర్వహించిన ఐ&బి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఈరోజు పరిశ్రమ, విద్యాసంస్థలు ఉ ప్రభుత్వం కోసం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో డ్రాఫ్ట్ ఏవిజిసి విధానాలపై మొదటి జాతీయ వర్క్‌షాప్ మరియు కన్సల్టేషన్‌ను నిర్వహించింది.ఏవిజిసికి సంబంధించిన అనేక కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ సంస్థల నుండి అలాగే ఆ రంగానికి చెందిన పరిశ్రమల సంఘాలు ఉ పరిశ్రమల ప్రముఖుల నుండి ఇందులో భాగస్వామ్యం ఉంది.

వర్క్‌షాప్‌ను ఐఅండ్‌బి మంత్రిత్వ శాఖ కార్యదర్శి మరియు ఏవిజిసి టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్ శ్రీ అపూర్వ చంద్ర ప్రారంభించారు. భారతదేశంలో ఏవిజిసి(యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ ఉ కామిక్స్ - ఎక్స్‌టెండెడ్ రియాలిటీ) రంగాన్ని బలోపేతం చేయడానికి మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాల గురించి ఆయన ప్రసంగించారు మరియు ఏవిజిసి రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందేందుకు రాష్ట్రాలు కూడా తమ వంతు కృషి చేస్తున్నాయని ఉద్ఘాటించారు.

ఐఅండ్‌బి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర తన ప్రారంభ ప్రసంగంలో ఏవిజిసి సెక్టార్‌కు చెందిన బహుళ ఎనేబుల్స్ గురించి మాట్లాడారు. విద్య మరియు నైపుణ్యం ఈ రంగానికి ప్రధాన అంశాలుగా ఉన్నాయన్నారు. ఏవిజిసి రంగం ఇటీవలి కాలంలో అపూర్వమైన వృద్ధి రేటును సాధించిందని, రాబోయే దశాబ్దంలో విపరీతంగా వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. సరైన వయస్సులో మన పిల్లలకు సరైన అవగాహన అందించడం తప్పనిసరి అని, తద్వారా వారు తమ సృజనాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు ఈ రంగంలో వృత్తిని సంపాదించడానికి అవకాశం ఉందని నైపుణ్యం మరియు విద్యకు సంబంధించి ముసాయిదా విధానంలో సమాన ప్రాధాన్యతనిస్తుందని కార్యదర్శి హైలైట్ చేశారు.

భవిష్యత్‌లో పరిశ్రమ పరిధిపై శ్రీ చంద్ర మాట్లాడుతూ 2000లలో భారతీయ ఐటీ రంగం ఉన్న దశలో నేడు ఏవిజిసి ఉందని అన్నారు. ఐటి రంగం ప్రపంచంలో గణనీయమైన సహకారిగా అభివృద్ధి చెందిందని మరియు అదే సామర్థ్యం ఏవిజిసి రంగంలో ఉందని చెప్పారు. ఈ రోజు హాలీవుడ్‌లోని ప్రధాన చలనచిత్రాలకు భారతదేశానికి చెందిన నైపుణ్యం మరియు మానవశక్తి సహకారం అందిస్తున్నాయని చెప్పారు. ఈ రంగంలోని ప్రతిభావంతులకు సరైన రకమైన నైపుణ్య మౌలిక సదుపాయాలను కల్పించేందుకు వాటాదారులు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు.

దేశ ఏవిజిసి ఆకాంక్షలను నెరవేర్చడంలో రాష్ట్రాల పాత్రను ఆయన మరింత హైలైట్ చేశారు. ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన వనరులను సమీకరించడం మరియు ప్రయత్నాలను పెద్దది చేయడంలో రాష్ట్రాల పాత్రను ఆయన గుర్తించారు. సెక్రెటరీ రీజనల్ సెంటర్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను రూపొందించడంపై నొక్కి చెప్పారు మరియు ఇప్పటికే కేంద్రంలో భాగమైన అనేక స్టార్టప్‌లతో కర్ణాటక ఈ దిశలో తీసుకున్న చర్యలను వివరించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అతుల్ కుమార్ తివారీ ఏవిజిసి రంగంలో భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడానికి, ఈ రంగంలో భవిష్యత్తుకు తగిన నైపుణ్యాన్ని సులభతరం చేయవలసిన అవసరాన్ని వివరించారు. విద్యార్థి అభ్యసనం మరియు అభివృద్ధికి సహాయపడే బలమైన భౌతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన హైలైట్ చేశారు. ఏవిజిసి రంగం వృద్ధికి స్కిల్లింగ్ చొరవ కీలకమని ఎంఎస్‌డిఈ గుర్తించింది. నైపుణ్యం పర్యావరణ వ్యవస్థను అందించడానికి ఉత్తమ ప్రయత్నాలను తీసుకోవడానికి సంస్థ కట్టుబడి ఉంది.

ఏవిజిసికి సంబంధించిన కొన్ని లైట్‌హౌస్ రాష్ట్రాలు వర్క్‌షాప్ సమయంలో వారి అభ్యాసాలను మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకున్నాయి. ఇది రాష్ట్రస్థాయి ఏవిజిసి విధానాలను రూపొందించడంలో వారికి సహాయం చేయడంతో సహా ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకత్వం అందించడానికి ఉద్దేశించబడింది. రాష్ట్ర ఏవిజిసి విధానంలోని వివిధ అంశాలపై రాష్ట్రాలు స్పష్టత పొందేందుకు తద్వారా రాష్ట్ర స్థాయి విధానాలను రూపొందించడంలో రాష్ట్రాలు వీలు కల్పించేందుకు వర్క్‌షాప్ సమయంలో కవర్ చేయబడిన సెషన్‌లు ఊహించబడ్డాయి.

ఎంఅండ్ఈ మరియు ఏవిజిసి-ఎక్స్‌ఆర్ స్పేస్‌లో పనిచేస్తున్న వివిధ ప్రముఖ కంపెనీలు మరియు ఇండస్ట్రీ బాడీల ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని దేశంలో ఈ రంగాన్ని ప్రోత్సహించడంపై తమ ఆలోచనలను పంచుకున్నారు.

ఈ జాతీయ వర్క్‌షాప్ దాని అనుకూలీకరణ ఉ స్వీకరణ కోసం రాష్ట్రాలకు మోడల్ స్టేట్ పాలసీని వ్యాప్తి చేసే ప్రాథమిక లక్ష్యంతో నిర్వహించబడింది. దాని వాటాదారుల అవసరాలకు అనుగుణంగా ముసాయిదా జాతీయ విధానంపై చర్చలకు వేదికను కూడా అందించింది. ఇంకా వర్క్‌షాప్ కొన్ని రాష్ట్రాలు ఏవిజిసి రంగాన్ని ప్రోత్సహించడానికి అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రదర్శించాయి.ఐఅండ్‌బి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (సినిమాలు) శ్రీ పృథుల్ కుమార్ ముగింపు వ్యాఖ్యలు మరియు కృతజ్ఞతలతో వర్క్‌షాప్ ముగిసింది.

ఏవిజిసి ప్రమోషన్ టాస్క్ ఫోర్స్ ఐఅండ్‌బి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. ఇది డిసెంబర్ 2022లో తన నివేదికను సమర్పించింది. ఇది తీసుకోవాల్సిన చర్యల కోసం మార్గదర్శక పత్రంగా స్వీకరించబడింది. ఇది రాష్ట్రాల కోసం జాతీయ విధానం ఉ మోడల్ పాలసీ ముసాయిదాను కూడా కలిగి ఉంది.

బందరు పోర్టుకు మంచి రోజులు..

అమరావతి, ఏప్రిల్ 18: బందరు ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న పోర్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. పోర్టు పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధమైంది. మే మూడో వారంలో బందరు పోర్టు పనులు ప్రారంభం కానున్నాయి. మూడేళ్ళలో పనులు పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారు. నాలుగు నెలల క్రితమే బందరు పోర్టు నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అనుమతుల్ని మంజూరు చేసింది. మార్చి నెలలోనే పనులు ప్రారంభించాలని భావించిన ప్పటికీ వివిధ కారణాల వల్ల ఆలస్యం అయింది. సుమారు 17 ఏళ్ళుగా పోర్టు పనులు మూడడుగులు ముందుకు ఏడడుగులు వెనక్కు చందంగా సాగాయి. ఈ క్రమంలో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక పోర్టు పనుల్లో కదలిక వచ్చింది. ఫైనాన్సియల్ క్లోజర్ రూ.4,500 కోట్ల రుణం మంజూరు చేసేందుకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. బందరు పోర్టుకు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉంది. కాలక్రమంలో అది కనుమరుగై పోయింది. తూర్పు తీరంలో తొలి వ్యాపార కేంద్రాన్ని ఆంగ్లేయులు ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. డాచ్, పోర్చుగీసు వారు కూడా మచిలీపట్నాన్ని వ్యాపార స్థావరంగా మార్చుకున్నారు.

బందరు పోర్టువల్ల పెద్దగా లాభం ఉండదని భావించిన ఆంగ్లేయులు పోర్టు కార్యకలాపాలను చెన్నైకు మార్చుకున్నారు. 1984 వరకు మచిలీపట్నం పోర్టులో అరకొరగా సాగిన కార్యకలాపాలు ఆ తరువాత నిల్చిపోయాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు మచిలీపట్నం పోర్టు పనులకు శ్రీకారం చుట్టారు. 2008 ఏప్రిల్‌లో పోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. నవయుగ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. ఆయన మరణానంతరం పోర్టు పనులకు గ్రహణం పట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని వైఎస్ఆర్ ప్రాజెక్ట్ కింద ముద్ర వేసి పక్కన పడేసింది.

భారత్ అధ్యక్షతన 100 వ జీ-20 సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ముఖ్యమైన మైలురాయి దాటింది. భారతదేశం అధ్యక్షతన 100వ జీ-20 సమావేశం జరిగింది. వారణాసిలో (ఓంఆూ) సమావేశం జరిగింది. మరో రెండు జీ-20 సమావేశాలు కూడా ఈ రోజు జరిగాయి. .ఆరోగ్య సేవలపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం గోవాలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం హైదరాబాద్‌లో జరిగాయి.

2022 నవంబర్ 16న బాలిలో జరిగిన సదస్సులో జీ-20 అధ్యక్ష బాధ్యతలను భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి అప్పగించారు. ఏడాది పాటు భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో కొనసాగుతుంది. 2022 డిసెంబర్ 1న జీ-20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించింది. 2023 నవంబర్ 30 వరకు భారతదేశం జీ-20 అధ్యక్ష హోదాలో విధులు నిర్వర్తిస్తుంది. ''వసుధైక కుటుంబకం''-''ఒక భూమి ఒకే కుటుంబం.ఒకే భవిష్యత్తు'' నినాదంతో భారతదేశం జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. భారతదేశ జాతీయ జెండాలో ఉన్న మూడు రంగులతో జీ-20 లోగో రూపొందింది. సవాళ్ల మధ్య పర్యావరణ హిత అభివృద్ధి సాధన అంశాన్ని లోగో సూచిస్తుంది.

జీ-20 లో 19 దేశాలు (అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీఅరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా) సభ్యత్వం కల్గి ఉన్నాయి. ప్రపంచ జీడీపీ లో 85% కలిగి ఉన్న జీ-20 దేశాలు ప్రపంచ వాణిజ్యంలో 75% పైగా వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది జీ-20 దేశాల్లో నివసిస్తున్నారు. ఉన్నారు.సభ్యత్వం కలిగి ఉన్నాయి.

భారతదేశం అధ్యక్షతన జరుగుతున్న జీ-20 సమావేశాల్లో ప్రతినిధులు వ్యక్తిగతంగా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇంతవరకు జరిగిన జీ-20 సమావేశాల్లో 110 దేశాలకు చెందిన దాదాపు 12,300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. జీ-20 సభ్య దేశాలు, 9 ఆహ్వానిత దేశాలు, 14 అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇంతవరకు జరిగిన 100 జీ-20 సమావేశాలు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 41 నగరాల్లో జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాల సహకారంతో దేశవ్యాప్తంగా జీ-20 సమావేశాలు విజయవంతంగా జరిగాయి. జీ-20 అధ్యక్ష హోదాలో దేశంలో దాదాపు 60 నగరాల్లో విదేశీ ప్రతినిధులు పాల్గొనే 200 కి పైగా జీ-20 సంబంధిత సమావేశాలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుంది. భౌగోళిక పరంగా ఇంతవరకు ఇంత భారీ విస్తీర్ణంలో గతంలో జీ-20 సమావేశాలు జరగలేదు.విస్తృత స్థాయిలో చర్చలు జరిగేలా చూసేందుకు మొత్తం 13 షెర్పా ట్రాక్ వర్కింగ్ గ్రూపులు, 8 ఫైనాన్స్ ట్రాక్ వర్క్ స్ట్రీమ్‌లు, 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌లు, 4ఇనిషియేటివ్‌లు ఏర్పాటయ్యాయి. అధ్యక్ష హోదాలో భారతదేశం జీ-20 లో తొలిసారిగా విపత్తు ప్రమాద తగ్గింపు పై వర్కింగ్ గ్రూప్ ఏర్పాటయింది. స్టార్ట్ అప్ 20 వర్కింగ్ గ్రూప్ తో సహా ముఖ్య శాస్త్రవేత్తల రౌండ్ టేబుల్ కూడా తొలిసారిగా ఏర్పాటయ్యాయి. ప్రైవేటు రంగం, విద్యా రంగం, ప్రజలు, యువత, మహిళల మధ్య చర్చలు జరగడానికి వీలు కల్పించే 11 ఎంగేజ్‌మెంట్ గ్రూప్ సమావేశాల్లో పార్లమెంట్ సభ్యులు,ఆడిట్ అధికారులు, స్థానిక పట్టణ సంస్థల అధికారులు పాల్గొంటారు.

ఇంతవరకు మూడు మంత్రుల స్థాయి సమావేశాలు జరిగాయి. మొదటి సమావేశం 2023 ఫిబ్రవరి 24-25 తేదీల్లో బెంగుళూరు లో జరిగింది.జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశం 2023 మార్చి 1-2 న న్యూఢిల్లీలో జరిగింది. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల రెండవ సమావేశం 2023 ఏప్రిల్ 12,13 తేదీల్లో వాషింగ్టన్ లో జరిగింది. రెండు షెర్పా సమావేశాలు ఉదయపూర్ (2022 డిసెంబర్ 4-7 తేదీలు), కుమారకోమ్ (30 మార్చి ? 2 ఏప్రిల్ 2023) లో జరిగాయి. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు, విదేశాంగ మంత్రుల సమావేశం, షెర్పా సమావేశాలకు సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలకు చెందిన ప్రతినిధులు రికార్డు స్థాయిలో హాజరయ్యారు. 28 దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు (18 జీ-20 సభ్య దేశాలు, 9 అతిథి దేశాలు, ఏయూ చాయ్ -కొమొరోస్), రెండు దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల డిప్యూటీ/సహాయ మంత్రులు (జపాన్, రిపబ్లిక్ అఫ్ కొరియా) విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యారు. జీ-20 దేశాలు గుర్తించిన ప్రాధాన్యతా అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపిన విదేశాంగ మంత్రుల సమావేశం ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. ఎమ్ బి డి సంస్కరణల అమలు, మొదటి ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో రుణ అంశాలు, బహుళ స్థాయి సంస్కరణలు, అభివృద్ధి సహకారం,ఆహారం, ఇంధన భద్రత, తీవ్రవాద నిరోధం,కొత్తగా ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు, ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి, విపత్తు ప్రమాద తీవ్రత తగ్గింపు అంశంపై విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆమోదించిన అంశాలపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది.

దక్షిణ దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు, అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ప్రధానమంత్రి అధ్యక్షతన భారతదేశం 2023 జనవరి నెలలో వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు నిర్వహించింది. దీనిలో 125 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. 18 దేశాలకు చెందిన అధిపతులు/ మంత్రులు సమావేశానికి హాజరయ్యారు. ఆఫ్రికా దేశాలకు జీ-20 లో భారతదేశం అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోంది.దక్షిణాఫ్రికా(జీ-20 సభ్య దేశం) మారిషస్, ఈజిప్ట్, నైజీరియా, ఏయూ చైర్- కొమరోస్, ఏయూడిఏ-ఎన్ఈపిఏడి ఆఫ్రికా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

భారతదేశం ఆతిథ్యం ఇస్తున్న సమావేశాలకు హాజరవుతున్న విదేశీ ప్రతినిధులు భారతదేశ వైవిధ్యం, సమ్మిళిత సంప్రదాయాలు,సాంస్కృతిక గొప్పతనాన్ని తెలుసుకోవడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిరు ధాన్యాలతో చేసిన వంటకాలను ప్రతినిధులు రుచి చూస్తున్నారు. అనేక రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, విహారయాత్రలు ప్రతినిధులను అలరిస్తున్నాయి. సమావేశాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 150కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న 7,000 మందికి పైగా కళాకారులు స్థానిక, జాతీయ కళారూపాలను ప్రదర్శించారు. ప్రజల భాగస్వామ్యంతో అనేక ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. సంపూర్ణ ప్రభుత్వం, సమాజ సహకారం స్ఫూర్తితో సమావేశాలు నిర్వహిస్తున్న భారతదేశం జీ-20 ని ప్రజల జీ-20 గా మార్చేందుకు కృషి చేస్తోంది. జీ-20 సమావేశాల సందర్భంగా పాఠశాలలు/కళాశాలలు/ విశ్వవిద్యాలయాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. స్థానికంగా జరుగుతున్న అన్ని కార్యక్రమాల్లో జీ-20 ప్రచార కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం క్విజ్ పోటీలు, సెల్ఫీ పోటీలు, చ జీ-20 ఇండియా కథల పోటీలు, జీ-20 ఇతివృత్తంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి, హరిత అభివృద్ధి, పర్యావరణహిత జీవన శైలి, సాంకేతిక మార్పు, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, మహిళా సాధికారత, ప్రపంచ శాంతి అంశాలపై దృష్టి సారించి పనిచేయాలని భారతదేశం నిర్ణయించింది.

భారతదేశం ప్రతిపాదించిన సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళిక కు జీ-20 సభ్య దేశాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం అనుసరిస్తున్న విధానాలు, సభ్య దేశాల నుంచి అందుతున్న సహకారంతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో జీ-20 కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

ముంబైలో ఇండియా స్టీల్ 2023 ఈవెంట్‌ని ప్రారంభించనున్న కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ, వాణిజ్య శాఖ, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ మరియు పరిశ్రమల ఛాంబర్ ఫిక్కీ సహకారంతో ఇండియా స్టీల్ 2023, ఉక్కు పరిశ్రమపై కాన్ఫరెన్స్ మరియు అంతర్జాతీయ ప్రదర్శనను ఏప్రిల్ 19-21, 2023 వరకు ముంబైలోని గోరేగావ్‌లోని ముంబై ఎగ్జిబిషన్ సెంటర్ నిర్వహిస్తోంది. ఉక్కు పరిశ్రమలో తాజా పరిణామాలు, సవాళ్లు మరియు అవకాశాల గురించి చర్చించడానికి పరిశ్రమ నాయకులు, విధాన రూపకర్తలు మరియు నిపుణులను ఒకచోట చేర్చడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఏప్రిల్ 19, 2023న ఇండియా స్టీల్ 2023 ప్రారంభ సెషన్‌ను కేంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా, భారత ప్రభుత్వ ఉక్కు మరియూ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీనియర్ ప్రభుత్వ అధికారులు మరియు విశిష్ట వక్తలు, శ్రీ సుభ్రకాంత్ పాండా (అధ్యక్షుడు, ఫిక్కీ), మరియు శ్రీమతి సోమ మొండల్ (ఛైర్‌పర్సన్, సెయిల్ మరియు ఛైర్, ఫిక్కీ స్టీల్ కమిటీ) తదితరులుపాల్గొని ప్రసంగిస్తారు. ఈ ఈవెంట్ సందర్భంగా, ఉక్కు రంగంలో తాజా ఉత్పత్తులు మరియు ఆవిష్కరణలను ప్రదర్శించే ప్రదర్శన కూడా ఏకకాలంలో నిర్వహించబడుతుంది. మూడు రోజుల వ్యవధిలో జరిగే ఈ ఈవెంట్ లో వివిధ అంశాలను కవర్ చేసే ఇన్ఫర్మేటివ్ సెషన్‌లలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. ఇండియా స్టీల్ 2023 సందర్భంగా, "రవాణా మౌలిక సదుపాయాల కల్పన ", "భారత ఉక్కు పరిశ్రమకు డిమాండ్ ", "గ్రీన్ స్టీల్ ద్వారా సుస్థిరత లక్ష్యాలు: సవాళ్లు మరియు భవిష్యత్ మార్గం," "సహకార విధానం అనుకూల విధానం, భారతీయ ఉక్కు కోసం కీలకమైన అంశాలు," మరియు "ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక పరిష్కారాలు" వంటి అంశాలను కవర్ చేస్తూ, ఇండియా స్టీల్ 2023 లో ముఖ్యమైన సెషన్‌లు నిర్వహించబడతాయి. ప్రతి సెషన్ భారతీయ ఉక్కు రంగంలోని సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించే లక్ష్యంతో పరిశ్రమ నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు నిపుణుల మధ్య లోతైన చర్చలను సులభతరం చేస్తుంది. సెషన్‌లు లబ్దిదారులకు ఆలోచనలు, అంతర్దృష్టులు మరియు అనుభవాలను మార్పిడి చేసుకోవడానికి వేదికను అందిస్తాయి, పరిశ్రమ యొక్క భవిష్యత్తు వృద్ధికి సహకారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి.ఇండియా స్టీల్ 2023 ఉక్కు పరిశ్రమ యొక్క ముఖ్య సమస్యలపై రౌండ్‌టేబుల్ చర్చల శ్రేణిని కూడా నిర్వహిస్తుంది.

ఇండియా స్టీల్ 2023 ఎగ్జిబిషన్ భారతీయ ఉక్కు పరిశ్రమ నుండి అధునాతన సాంకేతికతలు, ఉత్పత్తులు మరియు పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. ఈ ద్వైవార్షిక ఈవెంట్ కు హాజరైన వారికి పరిశ్రమల ప్రముఖులతో కలవడానికి, భవిష్యత్ వృద్ధి అవకాశాలపై అంతర్దృష్టులను పొందేందుకు మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఉక్కు పరిశ్రమ సహకారం కోసం అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది. ఇండియా స్టీల్ 2023 గురించి మరింత సమాచారం కోసం మరియు ఈవెంట్ కోసం నమోదు చేసుకోవడానికి, దయచేసి www.indiasteelexpo.inని సందర్శించండి.

సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు..

అమరావతి, ఏప్రిల్ 18:ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఏపీ ఉద్యోగ జేఏసీ అన్నమయ్య జిల్లా చైర్మన్ నరసింహా కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మిల్లర్ల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు : ఈవో ధర్మారెడ్డి

తిరుమల : ఏప్రిల్ 18: తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్న ప్రసాదాలు అందించడానికి మిల్లర్ల నుంచి నేరుగా బియ్యం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లు టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో మంగళవారం ఈవో, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ అన్నప్రసాదాలకు, ఇతర అవసరాలకు 2013 నుండి 2019వ సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి నాణ్యమైన సోనా మసూర బియ్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2019 లో ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు టెండర్ ద్వారా బియ్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారన్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా బియ్యం కొనుగోలు చేయడం వల్ల వ్యాపారస్తులు, మిల్లర్ల వద్ద కొని టీటీడీకి సరఫరా చేస్తున్నారన్నారు. టీటీడీ నేరుగా రైస్ మిల్లర్ల వద్ద కొనుగోలు చేయడం వలన మరింత నాణ్యమైన బియ్యం అందుతాయని ఆయన చెప్పారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు అన్న ప్రసాదాలను మరింత రుచికరంగా అందించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మిల్లర్లు వారం రోజుల్లో బియ్యం సరఫరా రేటు తెలియజేస్తామని చెప్పినట్లు తెలిపారు. ఇటీవల టీటీడీ అన్నప్రసాదంలో బియ్యం బాగాలేవని భక్తుల నుండి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రస్తుతం టెండర్ ద్వారా వ్యాపారస్తులు రూ.38 రూపాయలకు కేజి బియ్యం అందిస్తున్నారని ఈవో వివరించారు. గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు రైతు సాధికార సంస్థ, ఏపి మార్క్ ఫెడ్లతో ఒప్పందం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జేఈవో సదా భార్గవి, డిప్యూటీ ఈవోలు సెల్వం, శ్రీమతి పద్మావతి, జిఎం (కొనుగోలు) సుబ్రహ్మణ్యం జిఎం ప్రొక్యూర్మెంట్, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి శ్రీ శాస్త్రి, ఇతర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సామర్థ్యం కలిగిన యువ స్టార్టప్‌లను అనుసంధానించడానికి, గుర్తించడానికి ప్రారంభించిన "యువ పోర్టల్" సహాయపడుతుంది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18::కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ; పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ''యువ పోర్టల్''ను ప్రారంభించారు. సామర్థ్యం కలిగిన యువ స్టార్టప్ లను కనెక్ట్ చేయడానికి , గుర్తించడానికి "యువ పోర్టల్" సహాయపడుతుంది.

న్యూఢిల్లీలో ఎన్ పి ఎల్ "వన్ వీక్ -వన్ ల్యాబ్" కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా, డాక్టర్ జితేంద్ర సింగ్ 'వాటాదారుల భాగస్వామ్యం విస్తృత ఆధారితంగా లేకపోతే సరైన పరిశ్రమ మ్యాపింగ్ ,సరైన యోగ్యత లేకపోవడం వల్ల స్టార్టప్ లు స్థిరంగా ఉండకపోవచ్చని' హెచ్చరించారు.

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్

బంగారు తెలంగాణలో పూరి గుడిసెలా.. కేసీఆర్ ను ప్రశ్నించిన భట్టి

కరీంనగర్, ఏప్రిల్ 18:బంగారు తెలంగాణలో పూరి గుడిసెలా అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆయన చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని దొంగతుర్తి మీదుగా సాగింది. ఈనందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ? సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ పేదల గోసను పట్టించుకోవడం లేదని, ఆయన ధ్యాసంతా ముఖ్యమంత్రి కేసీఆర్ మెప్పు కోసమేనని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. దళిత రిజర్వు అయిన ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి కొప్పుల ఈశ్వర్ పేదల సంక్షేమం కోసం పాటుపడకుండా సీఎం కేసీఆర్ మెప్పు కోసమే పని చేస్తున్నారన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా ఉండి కూడా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల చట్టాన్ని అమలు చేసేందుకు చొరవ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రోడ్డు పక్కన చెర్ల జ్యోతితో పాటు ఐదు కుటుంబాలు పదేళ్లుగా చిన్నపాటి గుడిసెలలో ఉంటూ డబుల్ బెడ్‌రూం ఇప్పించాలని మంత్రికి మొరపెట్టుకున్నా ఇప్పించిన పాపాన పోలేదన్నారు. బంగారు తెలంగాణలో ఇలా పూరి గుడిసెలు ఎక్కడివని ఎద్దేవా చేశారు. నాలుగు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని అధికారం చేజిక్కించుకున్న కేసీ ఆర్ కుటుంబమే బంగారమైందన్నారు.

నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో ఒక్క కుటుంబమే బాగు పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ధరలు అదుపులో ఉండి ఏ ఒక్క సామాన్య, మధ్య తరగతి కుటుంబం ఇబ్బందులు పడలేదన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థం కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా లక్ష 25 వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. కనీసం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక గుంటకి కూడా సాగునీటిని అందివ్వలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు నిర్మించిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా మాత్రమే ఉత్తర తెలంగాణ సస్యశ్యామలమవుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాళేశ్వరం నుండి ఎల్లంపల్లికి 136 టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తిపోశారని, అదే గోదావరి వరద ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 1400 టీఎంసీల నీటిని కిందకు వదిలారని, కాళేశ్వరంతో ఫలితం శూన్యమన్నారు. అలాగే సింగరేణి ద్వారా లక్షా 25వేల ఉద్యోగాలు వస్తే.. వాటిని కుదించి 46వేలకు తగ్గించి, కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై సింగరేణిని ప్రైవేటు పరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకే దఫాలో, 500 రూపాయలకే సిలిండర్, ప్రభుత్వ మిగులు భూములు సాగు చేస్తున్న పేదలకు పట్టాల పంపిణీ, ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇంటి స్థలం లేని వారికి కూడా ఇంటి స్థలం కూడా సమకూర్చుతామన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, అన్ని కాంగ్రెస్ పార్టీ హాయంలో చేసిన పనులేనన్నారు. శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎనిమిది సార్లు శాసనసభలకు ఎన్నికైన అనుభవం ఉన్న నాయకుడని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీలా మారిందని, 4 కోట్ల మంది ప్రజలను మోసగించి తెలంగాణలో నలుగురు కుటుంబ సభ్యులు మాత్రమే ఉద్యోగాలు పొందారని విమర్శించారు. ఈ యాత్రలో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మద్దెల రవీందర్, గజ్జల స్వామి?, బొల్లి స్వామి, బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, వత్తిపాక ఎంపీటీ-నీ బద్దం అజయ్‌పాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సెంటు భూమి కూడా కబ్జా చేయలేదని చెప్పాలి

- గుడిలో వ్యవసాయశాఖ మంత్రి ప్రమాణం చేయాలి :రఘునందనరావు

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఒక సెంటు భూమి కూడా కబ్జా చేయలేదని వెంకటేశ్వరస్వామి గుడిలో వ్యవసాయశాఖ మంత్రి ప్రమాణం చేయాలని బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు డిమాండ్ చేశారు. ఈటలను బర్తరఫ్ చేసినట్లు.. వ్యవసాయశాఖ మంత్రిని సస్పెండ్ చేయాలన్నారు. కేసీఆర్ క్యాబినెట్‌లో బీసీ, దళిత నేతలకు ఒక న్యాయం.. అగ్రవర్ణాలకు మరొక న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఎస్టీ నిధులతో వ్యవసాయశాఖ మంత్రి ఫాంహౌస్‌కు రోడ్డు నిర్మించారని ఆరోపించారు. తాండాల్లో రోడ్ల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన ఎస్టీ నిధులను మంత్రి ఫాంహౌస్ కోసం వినియోగించటం దుర్మార్గమని మండిపడ్డారు. ఎకరం కొని పక్కన మరొక ఎకరాన్ని వ్యవసాయశాఖ మంత్రి కబ్జా చేశారని ఆరోపించారు. తల్లిదండ్రుల నుంచి తనకు 16ఎకరాలు సక్రమించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తన ఎన్నికల అఫడవిట్‌లో పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇనాం భూములు, ప్రభుత్వ భూముల్లో వ్యవసాయశాఖ మంత్రి రెండు ఫాంహౌస్‌లు కట్టారని అన్నారు. తనయుడైనా.. తనయ అయినా శిక్ష తప్పదని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు ఎటు పోయాయి? అని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లో ప్రారంభమైన డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభమైంది.కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఆల్కేష్ కుమార్ శర్మ జీ-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులకు స్వాగతం పలికి మూడు రోజుల సమావేశంలో చేపట్టే అంశాలను వివరించారు. టెలికాం శాఖ కార్యదర్శి శ్రీ. కే.రాజారామన్ జీడీపీ. డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై సమాచార అనుసంధానం చూపే ప్రభావాన్ని ప్రస్తావించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీ. ఏ. నారాయణ స్వామి నారాయణస్వామి తన ప్రసంగంలో దేశంలో వికలాంగులందరికి సమాచార వ్యవస్థ అందుబాటులోకి తెచ్చే అంశంలో డిజిటల్ అంత్యోదయ విధానం, యాక్సెస్‌బుల్ ఇండియా కార్యక్రమాల ప్రాధాన్యత వివరించారు. అంత్యోదయ విధానం స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు జరుగుతున్నాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసింహ్ చౌహాన్ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు ,పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. 200 రోజుల స్వల్ప వ్యవధిలో భారతదేశంలో 600 జిల్లాలకు 5జీ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా తక్కువ వ్యవధిలో ఈ కార్యక్రమం అమలు జరిగిందన్నారు. ప్రపంచంలో 2వ అతి పెద్ద టెలికాం వ్యవస్థ కలిగి ఉన్న భారతదేశంలో అతి తక్కువ డేటా ధరలు అమలులో ఉన్నాయన్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో 4జీ,5జీ రంగాల్లో అతి తక్కువ కాలంలో భారతదేశం సాధించిన ప్రగతి ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు.

సమావేశానికి సమాంతరంగా డీవోటీ మూడు అంశాలపై సమావేశాలు నిర్వహించింది. 'హై స్పీడ్ మొబైల్ బ్రాడ్ బ్యాండ్ -ప్రభావం' అనే అంశంపై జరిగిన సమావేశంలో కేంద్ర డీడీజి-డీవోటీ శ్రీ. వై.జి.ఎస్.సి. కిషోర్ బాబు, సింగపూర్ ప్రభుత్వం డైరెక్టర్ (అంతర్జాతీయ వ్యవహారాలు ప్రపంచ బ్యాంకు సీనియర్ డిజిటల్ స్పెషలిస్ట్ శ్రీ అరుణ్ శర్మ, ఏపీఏసీ,,జిఎస్ఎంఏ డైరెక్టర్ శ్రీ రాహుల్ షా, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ జాతీయ సుపరిపాలన విభాగం సీఈఓ శ్రీ అభిషేక్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. హై స్పీడ్ సౌకర్యం, సామాజిక రంగాల్లో (విద్య,ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాలు) డిజిటల్ సేవలు, ఏఐ,ఐఓటి, పరిశ్రమ 4.0. సమాజం 5.0 తదితర అంశాలపై చర్చలు జరిగాయి. మొబైల్ ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ల అందుబాటు, సీనియర్ ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సహకారం అందించే అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి.

2వ సదస్సులో 'డిజిటల్ ఇన్‌క్లూజన్ - కనెక్టింగ్ ది అన్‌కనెక్ట్' అనే అంశంపై చర్చలు జరిగాయి. ఐటియూ ప్రత్యేక సలహాదారు శ్రీమతి నూర్ సులీనా అబ్దుల్లా అనుసంధానం చేసిన సదస్సులో తెలంగాణ ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, ఎల్ఐఆర్‌నేసియా సీఈఓ శ్రీమతి హెలాని గల్పయ, దక్షిణాఫ్రికా ఐసీటీ చీఫ్ డైరెక్టర్ ములుంగిసీ మతిమంయే, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ సీఈఓ డాక్టర్ రాజ్‌కుమార్ ఉపాధ్యాయ, ఎయిర్ జల్లీ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్, స్టాటజీ అండ్ ఆపరేషన్ మైఖేల్ గింగుల్స్ సమావేశంలో పాల్గొన్నారు. డిజిటల్ పరివర్తన ద్వారా ప్రపంచంలో నివసిస్తున్న వారందరినీ అనుసంధానం చేయాల్సిన అవసరంపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అందుబాటు,, స్వీకరణ, విలువ సృష్టి, వినియోగం, అర్థవంతమైన ఉపయోగాలు, అవగాహన, వేగం, స్థోమత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ నైపుణ్యం వంటి ముఖ్యమైన అంశాలను ప్యానెల్ చర్చించింది.

'సుస్థిర హరిత డిజిటల్ మౌలిక సదుపాయాలు;సవాళ్లు,అవకాశాలు' అనే అంశంపై 3వ సదస్సు జరిగింది. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్, వాటర్ అధిపతి ఫువ రహో, ఏపీఏసీ ఎనర్జీ అండ్ వాటర్ స్ట్రాటజీ అధిపతి శ్రీ అవినాష్ శేఖర్, బ్రెజిల్ ప్రభుత్వ డిజిటల్, టెలికాం పాలసీ కోఆర్డినేటర్ ఎయిర్టెల్ సీటీవో శ్రీ రణదీప్ సెఖోన్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. హరిత మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇతర రంగాలలో హరిత అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలు, కర్బన ఉద్గారాల తగ్గింపు, పునరుత్పాదక ఇంధన వనరులు, డిజిటల్ పరివర్తన తదితర అంశాలు సదస్సులో చర్చకు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలు కూడా చర్చకు వచ్చాయి.

ఐఐటీ హైదరాబాద్ ను సందర్శించి 5జీ, ఐఓటీ, 6జీ ప్రొటోటైప్, అటానమస్ నావిగేషన్, ఏఐ ఆధారిత ఆర్ఎన్ఏ -ఎలక్ట్రానిక్ కిట్ రంగాల్లో సాగుతున్న అత్యాధునిక పరిశోధన, ప్రాజెక్టులను జీ-20 ప్రతినిధులు పరిశీలించారు.

ఎన్సీపీకి అజిత్ పవార్ బిగ్ షాక్...30మంది ఎమ్మెల్యేలతో బీజేపీ తీర్థం?

ముంబయి ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : మహారాష్ట్రలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) కి చెందిన అజిత్ పవార్ 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో బీజేపీ చేరనున్నారని వార్తలు సంచలనం రేపాయి. మంగళవారం అజిత్ పవార్ ముంబయిలో ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేయనున్నారని సమాచారం.30 నుంచి 34 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు అజిత్ పవార్ బాటలో పయనించేందుకు వీలుగా బీజేపీ తీర్థం తీసుకోనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తిరుగుబాటు శివసేన నాయకుడు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఒక సంవత్సరం లోపే ఎన్సీపీ నేత అజిత్ పవార్ బీజేపీలో చేరనుండటంకలకలం రేపుతోంది.రాబోయే రోజుల్లో తమ నాయకుడు అజిత్ పవార్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆయనకు విధేయులుగా ఉంటామని ఎన్సీపీ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.కాగా శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ఆదివారం ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ ఇటీవల ఉద్వవ్ ఠాక్రేతో కలిసినపుడు తమ పార్టీ ఎప్పటికీ బీజేపీతో చేతులు కలపదని చెప్పినట్లు సమాచారం.ఇటీవల ఎంఎన్‌సీ బ్యాంక్ కుంభకోణం కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జ్ షీటులో అజిత్ పవార్, అతని భార్య సునేత్రల పేర్లను తొలగించింది.ఇతర నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే, ఛగన్ భుజబల్, ధనంజయ్ ముండేతో సహా ప్రముఖులు అజిత్ పవార్ ఉద్దేశాలను సమర్థించారని సమాచారం.అయితే రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు జయంత్ పాటిల్, ఆ పార్టీ నేత జితేంద్ర అవద్ మాత్రం బీజేపీతో చేతులు కలపడాన్ని ఇష్టపడడం లేదు.కొంతమంది అజిత్ క్యాంపు ఎమ్మెల్యేలు ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్‌ను కలిశారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అజిత్, ఇతర ఎన్‌సీపీ నాయకులతో కలసి వస్తే, అది మహారాష్ట్రలో ఎన్‌డీఏకు క్లీన్ స్వీప్ అవుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అధికార పార్టీలో చేరడం వల్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేడిని ఎదుర్కొంటున్నందున అజిత్, అతని కుటుంబం, ప్రఫుల్ పటేల్, హసన్ ముష్రీఫ్ వంటి అనేక మంది ప్రతిపక్ష నాయకులు వారికి కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి ఉపశమనం లభించవచ్చని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

అధికార పార్టీతో చేతులు కలపడం వల్ల వారి నియోజకవర్గాలకు అధిక నిధులు వస్తాయి,దీంతో తదుపరి ఎన్నికల్లో వారి నియోజకవర్గాల్లో తమకే ఆధిక్యత లభిస్తోందని వారు భావిస్తున్నారు.శరద్ పవార్ లేకపోతే ఈ చర్య ఫలించదని చాలా మంది ఎమ్మెల్యేలు భావిస్తున్నారు.శరద్ పవార్ తనకు మద్దతివ్వకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని అజిత్ పవార్ భయపడుతున్నారు.మొత్తం మీద మహారాష్ట్రరాజకీయం మహా రసవత్తరంగా మారింది.

రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల ఫిర్యాదులపై ముంబైలో రియల్ ఎస్టేట్ రంగం వర్గాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో చేసిన ప్రయత్నాలు విజయవంతం కావడంతో రియల్ ఎస్టేట్ రంగం ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. దీనిలో భాగంగా 2023 ఏప్రిల్ 18న ముంబై లో ' రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు' అనే అంశంపై కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయించింది. మహారాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది.

వినియోగదారుల సంఘాలకు అందుతున్న మొత్తం ఫిర్యాదుల్లో 10% వరకు రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయి. వివిధ వినియోగదారుల సంఘాలలో ఇంతవరకు 2,30,517 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో 1,76,895 ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయి. వివిధ సంఘాల వద్ద 523,622 కేసులు పెండింగ్ లో ఉన్నాయి. గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి రేరా, ఎన్ సి ఎల్ టీ లాంటి ట్రిబునళ్లు పనిచేస్తున్నప్పటికీ వినియోగదారుల కమిషన్ల వద్ద కేసులు పెండింగ్ లో ఉన్నాయి.

రియల్ ఎస్టేట్ రంగంలో ఫిర్యాదుల పరిష్కారానికి తొలిసారిగా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

గృహ నిర్మాణ రంగంలో వివాదాల సంఖ్య తగ్గించడానికి సహకరించే విధాన నిర్ణయం రూపకల్పనపై సమావేశం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. దీనికోసం వినియోగదారుల సంఘాలకు అందిన ఫిర్యాదులను సమగ్రంగా విశ్లేషిస్తారు. ఫిర్యాదుల దాఖలకు దారితీస్తున్న ప్రధాన కారణాలను గుర్తించడం జరుగుతుంది.

గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన కేసుల పరిష్కారానికి రేరా లాంటి సంస్థలు అందుబాటులో ఉన్నప్పటికీ వినియోగదారుల సంఘాలను వినియోగదారులు ఎందుకు ఆశ్రయిస్తున్నారు అన్న అంశాన్ని కూడా పరిశీలిస్తారు. దీనితో పాటు గృహ నిర్మాణ రంగానికి సంబంధించిన ఫిర్యాదులను వేగంగా సమర్థంగా పరిష్కరించడానికి అమలు చేయాల్సిన చర్యలపై కూడా రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చిస్తారు.

జాతీయ లోక్ అదాలత్ 12.11 .2022 న రాష్ట్ర/జిల్లా వినియోదారుల సంఘాల సహకారంతో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న అనేక కేసులు పరిష్కారం అయ్యాయి. గతంలో వినియోగదారుల సంఘాల ఎదుట పెండింగ్ లో ఉన్న బీమా, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.

ముంబై రౌండ్ టేబుల్ సమావేశం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి అధ్యక్షతన జరుగుతుంది. సమావేశంలో జాతీయ సంఘం సభ్యులు, మహారాష్ట్ర, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, రేరా అప్పిలేట్ ట్రిబ్యునల్ మహారాష్ట్ర అధ్యక్షుడు, ఢిల్లీ, మహారాష్ట్ర రేరా చైర్మన్లు, ఢిల్లీ, బెంగళూరు, థానే, పూణే, రాయగఢ్, చండీగఢ్ జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రేరా, ఐబిబిఐ, మహారాష్ట్ర ప్రభుత్వం,ఏఎస్సీఐ, బిల్డర్ల సంఘం ప్రతినిధులు పాల్గొంటారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల వ్యవహారాల శాఖ కృషి చేస్తూ వినియోగదారుల హక్కుల చట్టం 2019 నిబంధనల అమలు కోసం కృషి చేస్తోంది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం, పెండింగ్ కేసుల పరిష్కారం కోసం గతంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహించింది.

ఒక్క ఫొటో వంద మాటలకు సమాధానం : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి):ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ ఫొటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన ఫ్లీనరీ సమావేశాలకు ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఫొటో వంద మాటలకు సమాధానం ఇస్తుందని, ప్రతీ ఫొటో వెనుక ఒక జ్ఞాపకం దాగి ఉంటుందని అన్నారు. ఫొటోగ్రఫీ రంగం ఆధునికత సంతరించుకుంటున్న నేపథ్యంలో గ్రామీణ ఫొటోగ్రాఫర్లు ఉనికి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతన సాంకేతికను అందిపుచ్చుకొని, వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలోని ఫొటో గ్రాఫర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు. త్వరలోనే ఫొటో గ్రాఫర్ల సంక్షేమ భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోబో తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్ రావు ఆరోపణలు అవివేకం.. మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18:రఘునందన్ రావు చేసిన ఆరోపణలు అవివేకమైనవని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తమ స్వగ్రామం పాన్ గల్ లో తనకు ఉన్న భూములు 2014, 2018 ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నవే .. ఆ వ్యవసాయ క్షేత్రంలో ఉన్నది తన నతీమణి సొంత డబ్బులు, బ్యాంకులోనుతో కట్టుకున్న ఇల్లు అన్నారు మంత్రి నిరంజన్ రెడ్డి. విదేశాల్లో చదువుకుని, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న మేజర్లు అయిన తమ ఇద్దరు అమ్మాయిలు స్వార్జితంతో చండూరులో సురవరం ప్రతాపరెడ్డి వారసుల నుండి, ఇతరుల నుండి చట్టబద్ధంగా భూములు ఖరీదు చేశారు.. ఎస్టీల పేరు మీద కొని తర్వాత మార్చుకున్నారని రఘునందన్ రావు ఆరోపించారు.

కొందను తవ్వి ఎలుకను పట్టినట్లు, ఏదో రంధ్రాన్వేషణ చేసినట్లు తొలుత భూములు కొని ఎస్టీల పేరు మీదకు.. తర్వాత మంత్రి కుటుంబ సభ్యుల పేరు మీదకు వెళ్లాయని రఘునందన్ రావు అన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ? తల్లితండ్రులను కోల్పోయిన పసిబాలుడు గౌడ నాయక్ ను చేరదీసి ఇంట్లో పెట్టుకుని పెంచి పెద్దచేసి ఉన్నత చదువులు చదివించింది వనపర్తి నియోజకవర్గం అంతా తెలుసు.. తాను తమ కుటుంబసభ్యుడే.. ప్రస్తుతం ఇంటి వ్యవహారాలు చూసుకునేది అతడేనన్నారు. భూములు కొన్న వారితో అగ్రిమెంట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి విదేశాల్లో ఉన్న పిల్లలు కరోనా నేపథ్యంలో సకాలంలో రాలేని పరిస్థితుల్లో గౌడనాయక్ పేరు మీద కొంత భూమి రిజిస్టర్ చేసి తర్వాత పిల్లల పేరు మీదకు మార్చుకోవడం జరిగిందన్నారు. కనీస సమాచారం లేకుండా రఘునందన్ రావు గుడ్డి ఆరోపణలు చేయడం అవివేకం .. దురుద్దేశపూర్వక ఆరోపణలపై చట్టపరంగా ముందుకెళ్తామన్నారు.

మూడు ఫాంహౌజ్ లు ఉన్నాయని ప్రచారం చేయడం అవివేకమన్నారు. పశువుల కొట్టాలు, కూలీల రేకుల షెడ్లు కూడా ఫాంహౌజ్ లుగా కనిపిస్తే అది నీ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. పెద్దమందడి మండలం మోజెర్లలో 50 ఎకరాల భూమి అని ఆరోపించారు.. కానీ అది వెల్టూరు గ్రామ పరిధి ?. అక్కడ లండన్ లో డాక్టర్ గా పనిచేస్తున్న తన సొంత మరదలు కవిత, వారి స్నేహితులకు ఉన్న భూమి 11.20 ఎకరాలు మాత్రమేనన్నారు. అక్కడ ఫాంహౌజ్ లేదు.. కూరగాయల తోటలున్నాయన్నారు. దానికి ప్రభుత్వం నుండి ఆ భూమికి ఏ రహదారి మంజూరు కాలేదు.. వారు ఇక్కడ ఉండరు కాబట్టి అప్పుడప్పుడు పర్యవేక్షణకు తాను వెళ్తుంటానన్నారు. ఈ మూడు వ్యవసాయ క్షేత్రాలకు రఘునందన్ రావుకు నచ్చినవాళ్లతో, నచ్చిన సర్వేయర్ ను తీసుకుని రేపే వెళ్లొచ్చు.. లేదా, ఆయనకు ఇష్టం వచ్చినప్పుడు వెళ్లి సర్వే చేయించుకోవడానికి అంగీకరిస్తున్నానన్నారు. న్యాయంగా చట్టప్రకారం కొనుగోలు చేసిన దానికన్నా ఒక్క గుంట ఎక్కువ ఉన్నా ఆ భూములను తమ పిల్లలు వదిలేస్తారన్నారు .. తాను తన పదవికి రాజీనామా చేస్తానని, లేకుంటే నువ్వు అక్కడే నీ పదవికి రాజీనామా చేసిపోవాలని సవాల్ విసిరారు.

తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం సంఘటనను ఈ భూములకు ముడిపెట్టడం నీచపు ఆరోపణ అన్నారు. జుగుప్సాకరం .. రికార్డులు మండలస్థాయిలోనే కాదు జిల్లా స్థాయిలో, సీసీఎల్ఎ లో కూడా ఉంటాయని, ఒకచోట రికార్డులు లేకుంటే మరో కార్యాలయంలో ఉంటాయన్న కనీస పరిజ్ఞానం లేకపోతే ఎలా ? అన్నారు. రఘునందన్ రావును ఎవరు ఆడిస్తున్నారో తమకు తెలుసు .. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీలు వేరు వేరు కాదు .. రెండు ఒక తాను ముక్కలేనని.. వారి ఎజెండా, కార్యాచరణ ఒక్కటే అని ప్రజలకు తెలుసన్నారు. చాలా ప్రయత్నాలు చేసి తన నియోజకవర్గంలో కొందరిని లోబర్చుకుని వ్యతిరేక కార్యకలాపాలు మొదలుపెట్టారన్నారు. రాజకీయంగా ఎదుర్కునే శక్తి లేక బురదజల్లే కార్యక్రమం మొదలుపెట్టారు .. గత ఎన్నికలలోనూ ఇటువంటి ప్రచారమే చేశారు.. ఇప్పుడు అదే మొదలుపెట్టారన్నారు. 40 ఏళ్ల న్యాయవాది, రాజకీయ చరిత్రలో అక్రమాలకు, తప్పుడు చర్యలకు పాల్పడలేదన్నారు. రఘునందన్ రావు భేషరతుగా క్షమాపణ చెప్పాలి.. చట్టబద్ధమైన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నిరంజన్ రెడ్డి భయపడరు

కులగణనకు 16 పార్టీలు మద్దతు శుభ పరిణామం

–ఇది జాతీయ బిసి సంక్షేమ సంఘం పోరాట ఫలితం

– జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కులాల వారి లెక్కలు తీయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మరియు రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రిని కోరుతూ లేఖలు రాయడం శుభ పరిణామమని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎం.పి ఆర్. కృష్ణయ్య అన్నారు. మంగళవారం బిసి భవన్ లో పలు బిసి సంఘాల నేతలతో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు. ఇటీవల డిల్లీలో మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సీతారాం ఏచూరి, అఖిలేశ్ యధవ్, తేజస్వి యధవ్ తో సహ 16 పార్టీల నాయకులను కలిసి చర్చలు జరిపిన తరువాత అన్నీ పార్టీలు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడం జాతీయ బిసి సంక్షేమ సంఘం పోరాట పలితమన్నారు. ఇంతకు పూర్వం బీహార్, ఒరిస్సా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు కూడా కులాల వారీగా లెక్కలు తీయాలని ప్రభుత్వం పరంగా నిర్ణయం తీసుకుంది. కులలవారి లెక్కలు తీయడానికి కేంద్ర ప్రభుత్వానికి అన్నీ పార్టీలు ముఖ్యంగా 16 పార్టీలు పార్లమెంటులో లోపల – బయట పూర్తిగా మద్దతు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయకుండా బీసీ వ్యతిరేక వైఖరి అవలంబించడం మనుకోవాలని కోరారు. కుల గణన కేంద్ర ? రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాల కోసం అవసరం. కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘీక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి వారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు లబిస్తాయి. జనాభా ప్రకారం కులాల కార్పొరేషన్లకు, పెడరేషన్లకు బడ్జెట్ కేటాయించి వారి ఆర్థికాభివృద్ధి కి చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది, బి.సి కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయోజపడు తుంది.

కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులంధరూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని కోరారు. జనగణన పట్టికలో 34 కాలమ్స్ పెట్టడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకించడం దుర్మార్గం. ఒక్క రూపాయి అదనపు ఖర్చు లేకుండా దేశంలోని కులాల వివరాలన్నీ వస్తాయి. ఎందుకు ఃఏఖ ప్రభుత్వం అంగీకరించడం లేదు. దేశంలోని 75 కోట్ల మంది బి.సి లకు అభివృద్ధి చేయకుండా భారతదేశం అగ్రదేశంగా తయారవుతుందా? ఎందుకింత బి.సి ల పట్ల కక్షా! వివక్షా ! బి.సి ల పట్ల కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలుచేశారు. మిగతా 38 సిఫార్సులు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా? అమలు చేయరా? ఈ పేదకులాలు అభివృద్ధి చెందకూడదా? బి.సి. కులాలను కులకోణంలో చూసి ఈర్ష్య, ద్వేషాలతో అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

శిక్షా కాలం పూర్తి కాకుండానే విడుదల చేయడానికి కారణాలేమిటి?

– గుజరాత్ ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బిల్కిస్ బానో కేసు లో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మందిని శిక్షా కాలం పూర్తి కాకుండానే విడుదల చేయడానికి కారణాలేమిటని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు నిలదీసింది. విశాల సమాజాన్ని ప్రభావితం చేసే అమానుష నేరాలకు సంబంధించిన కేసుల్లో శిక్ష తగ్గింపును పరిశీలించేటపుడు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం ఏకీభవించిందనే ఏకైక కారణం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తన వివేకాన్ని వర్తింపజేయవలసిన అవసరం లేదని భావించకూడదని తెలిపింది. ఈ కేసులో నేర తీవ్రతను పరిగణనలోకి తీసుకుని ఉండవలసిందని జస్టిస్ కేఎం జోసఫ్, జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం చెప్పింది. ఆపిల్ పండ్లను నారింజ పండ్లతో పోల్చకూడదని, అదే విధంగా నరమేధాన్ని ఓ వ్యక్తి హత్యతో పోల్చకూడదని తెలిపింది. జస్టిస్ జోసఫ్ మాట్లాడుతూ, ప్రభుత్వం వివేకాన్ని ఉపయోగించిందా? అనేదే ప్రశ్న అన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడానికి ఆధారం ఏమిటి? అన్నారు. దోషులు తమ సహజ జీవితంలో మిగిలిన భాగమంతా జైలులోనే గడపాలని జ్యుడిషియల్ ఆర్డర్ చెప్తోందన్నారు. అయితే ఆ దోషులను కార్యనిర్వాహక శాఖ ఆదేశాలతో విడుదల చేశారన్నారు. ''ఈ రోజు ఈ మహిళ (బిల్కిస్ బానో), రేపు మీరు కావచ్చు, నేను కావచ్చు'' అన్నారు. నిష్పాక్షిక ప్రమాణాలు ఉండటం తప్పనిసరి అన్నారు. ''మీరు కారణాలు చెప్పకపోతే, మేము మా సొంత నిర్ణయాలు తీసుకుంటాం'' అన్నారు. మార్చి 27న జరిగిన విచారణలో కూడా సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని నిలదీసింది. ఇతర హత్య కేసుల్లో అనుసరించిన ఏకరీతి ప్రమాణాలను ఈ కేసులో కూడా వర్తింపజేశారా? అని అడిగింది. 2002లో జరిగిన గోద్రా అల్లర్లలో అత్యంత భయానకమైనవని తెలిపింది. బిల్కిన్ బానోపై సామూహిక అత్యాచారం చేసి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేయడం అత్యంత దారుణమని వ్యాఖ్యానించింది. సాధారణ హత్య కేసుల్లో తాము జైళ్లలో మగ్గిపోతున్నామని, తమ శిక్షాకాలాన్ని తగ్గించడం గురించి పరిశీలించడం లేదని ఈ కోర్టును ఆశ్రయిస్తుండటం తెలుసునని చెప్పింది. ఈ కేసులో దోషులను శిక్షా కాలం పూర్తి కాకుండానే విడుదల చేయడాన్ని బాధితురాలు బిల్కిస్ బానో సహా మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పిటిషన్లపై తదుపరి విచారణ మే 2న జరుగుతుందని తెలిపింది.

21 సంవత్సరాల వయసులో... 2002లో జరిగిన గోద్రా అల్లర్లలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి, ఆమె కుటుంబంలోని ఏడుగురు సభ్యులను హత్య చేశారు. అప్పటికి ఆమె వయసు 21 సంవత్సరాలు, గర్భిణి కూడా. ఈ కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మంది దోషులకు గుజరాత్ ప్రభుత్వం శిక్షా కాలాన్ని తగ్గించింది. దీంతో గత ఏడాది ఆగస్టు 15న గోద్రా ఉప కారాగారం నుంచి వారు విడుదలయ్యారు. అప్పటికి వారు 15 సంవత్సరాలకుపైగా జైలు జీవితం గడిపారు. వీరు విడుదల కావడంతో బిల్కిస్ బానో గత ఏడాది నవంబరు 30న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై సామూహిక అత్యాచారం చేసిన 11 మంది జీవిత ఖైదు అనుభవించవలసి ఉండగా, ముందుగానే జైలు నుంచి విడుదల చేయడాన్ని ప్రశ్నించారు. దోషులు విడుదల కావడం వల్ల సమాజం ఆత్మ వణికిందని చెప్పారు.

బిఆర్ఎస్ పార్టీవి పథకాలు.. బిజేపివి పన్నాగాలు: మంత్రి హరీశ్‌రావు

నల్గొండ, ఏప్రిల్ 18: కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ అన్ని రంగాల్లో తెలంగాణపై వివక్ష చూపుతున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇవాళ నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్‌లో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి హరీశ్‌రావు ఃఖీూ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కుట్రల పార్టీ అని విమర్శించారు. ఃఖీూ పార్టీ ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే.. బీజేపీ అధికారం కోసం పన్నాగాలు పన్నుతోందని, ఃఖీూ వి పథకాలైతే, ఃఏఖ వి పన్నాగాలని మండిపడ్డారు. బీజేపీ పన్నాగాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి విషయంలో దేశంలో తెలంగాణతో పోటీపడే రాష్ట్రం ఏదైనా ఉందా అని మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలో రూ.2 వేల పెన్షన్ ఇస్తుంటే.. డబుల్ ఇంజిన్ సర్కారు ఉన్న గుజరాత్‌లో మాత్రం కేవలం రూ.600 మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. నలభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం రైతుబంధు, కల్యాణలక్ష్మి లాంటి పథకాలను ఎందుకు తీసుకురాలేదన్నారు. భారతీయ జనతాపార్టీ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి కూడా ఃఖీూ పార్టీదే అధికారమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గనకల్చర్.. బీఆర్ఎస్ పాలనలో ఉన్న రాష్ట్రంలో అగ్రికల్చర్ ప్రధానమైనవిగా ఉన్నాయని మంత్రి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతుల సంపద పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన రైతు సంక్షేమ పథకాలవల్లే తెలంగాణలో భూముల విలువ పెరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువులు కొట్లాట ఎక్కడైనా ఉందా అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులు ఎరువుల కోసం మళ్లీ లైన్‌లలో నిలబడాల్సిన పరిస్థితి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

ఉత్తరాంధ్రలో అభివృద్ధి వెలుగులు.. 3 వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణం

అమరావతి, ఏప్రిల్ 18:ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ నిర్మాణానికి ముహూర్తం కుదిరింది. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి బుధవారం పోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మూలపేట పోర్ట్ నిర్మాణం పూర్తయితే వెనకబడిన ప్రాంతంగా ముద్ర పడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్దశ పడుతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

సుమారు రూ.3000 కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచారు. రాష్ట్రంలో విశాఖపట్నం పోర్ట్ తర్వాత మూలపేట పోర్ట్‌కు ఆస్థాయి ప్రాధాన్యత దక్కేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. మూలపేట పోర్టు అందుబాటులోకి వస్తే శ్రీకాకుళం ప్రాంత రూపురేఖలు మారిపోనున్నాయి. రానున్న రోజుల్లో శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుంది.

గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసింది. దీంతో పనుల్లో ఒక్క అడుగుకూడ కదల్లేదు. వైసీపీ ప్రభుత్వ హయంలో సీఎం వైఎస్ జగన్ మూలపేట పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మాణానికి కావాల్సిన స్థల సేకరణ పూర్తి చేశారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి నిధుల్ని ప్రభుత్వం సమకూరుస్తోంది. పోర్ట్ నిర్మాణం పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కడంతో పాటు ఆ ప్రాంతం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

కీలకం కానున్న మూలపేట పోర్ట్..

శ్రీకాకుళం జిల్లాకు ఆశాకిరణమైన మూలపేట మేజర్ పోర్ట్ నిర్మాణ పనులకు రంగం సిద్ధమైంది. కేవలం మన రాష్ట్రం నుంచే కాకుండా చత్తీస్‌గడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, దక్షిణ ఒడిస్సా రాష్ట్రాల నుంచి ఎగుమతులు దిగుమతులకు ఈ పోర్ట్ అత్యంత కీలకం కానుంది. రూ.16 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం మూలపేట పోర్ట్‌కే ఉన్నాయని మారీటైం బోర్డు వర్గాలు అంచనా వేస్తున్నాయి. పలు కీలక పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు, ధర్మల్ కోల్, కుకింగ్ కోల్ ఎరువులు ముడి జీడిగింజలు, సున్నపు పరాయి, వంటనూనెల ఎగుమతి., దిగుమతులకు ఈ పోర్ట్ కేంద్రం కానుంది.

ఇక్కడ నుంచి మినరల్ శాండ్, ముడి ఇనుము, జీడిపప్పు, ఫెరో ఉత్పత్తులతో పాటు సోయామిల్, గ్రెనైట్, జ్యూట్ ఐరన్, స్టీల్ ఉత్పత్తులకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ల్యాండ్ లార్డ్ మోడల్ విధానంలో చేపట్టిన పోర్ట్ నిర్మాణపనుల్ని రూ.2949 కోట్ల 70 లక్షలతో కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించారు. నాలుగు బెర్త్‌ల నిర్మాణంతో తొలిదశ ఉంటుంది. పోర్ట్ వార్షిక సామర్థ్యం 83.3మిలియన్ టన్నులు కాగా తొలిదశలో 23.5 మిలియన్ టన్నులతో పోర్ట్‌ను అభివృద్ధి చేయనున్నారు. నాలుగు బెర్త్‌ల్లో రెండు జనరల్ కార్గో, ఒకటి బొగ్గు మరొకటి కంటైనర్‌తో పాటు ఎగుమతి, దిగుమతులకు వినియోగించుకోనున్నారు.

పేరు మారింది ఇలా..

శ్రీకాకుళం జిల్లాలోని భావనపాడు పోర్టును మూలపేట పోర్టుగా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. పోర్టుకు భూసమీకరణ నిమిత్తం జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ – మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించినప్పుడు గ్రామస్థులు పోర్టు సంబంధింత భూములన్నీ మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లోనే ఉన్నాయని, పోర్టు ప్రతిపాదిత ప్రాంతంలో భావనపాడు లేనందున పోర్టుకు మూలపేట పోర్టుగా పేరు పెట్టాలని కోరడంతో భావనపాడు పోర్ట్ ను మూలపేట పోర్ట్ గా పేరు మార్చారు.

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఢిల్లీలో పరపతి తగ్గిందా?

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఢిల్లీలో పరపతి తగ్గింది. బీజేపీ నేతలు జగన్‌కు మొహం చాటేస్తున్నారు. అటు ప్రధనమంత్రి నరేంద్రమోదీ హోం మంత్రి అమిత్ షా లు కూడా పట్టించుకోవడంలేదు. వైఎస్ వివేకా హత్య కేసు నేపథ్యంలో సీఎం ఢిల్లీకి రావాలనుకున్నారు. అయితే ముఖ్యమంత్రికి ఢిల్లీలో ఎవరి అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో సైలంట్ అయ్యారు. కర్నాటక ఎన్నికల్లోబిజీగా ఉన్నామని బీజేపీ అగ్రనేతలు తప్పించుకుంటున్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీలు సీఎం రమేష్ సుజనా చౌదరీలు చక్రం తిప్పుతున్నారు. దీంతో బీజేపీ నేతలు జగన్‌కు దూరం అవుతున్నారు. ఢిల్లీపైనే గంపెడాశలు పెట్టుకున్న సీఎం జగన్ ప్రధాని మోదీ, అమిత్ షాల అపాయింట్ మెంట్ల కోసం శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. వారి అపాయింట్‌మెంట్లు లభిస్తే ఏ నిమిషంలోనైనా జగన్ ఢిల్లీకి రావాలనుకుంటున్నారు. ఎంపీ విజయసాయిరెడ్డిని దూరం పెట్టడంతో జగన్‌ను కొత్త సమస్యలు చుట్టుముట్టాయి. ఢిల్లీలో జగన్ తరపున చక్రం తిప్పే నేతే లేకుండా పోయారని వైసీపీ ఎంపీలు భావిస్తున్నారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ.. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 27

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణకై తెలంగాణ వ్యాప్తంగా ఆసక్తి గల యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు.

మంగళవారం కాచిగూడలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

అదే విధంగా ఐటీ రంగం, ఇన్ఫర్మేషన్ రంగం, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీర్, పాలిటెక్నిక్, డిప్లొమా చదివిన అర్హత గల గల యువతీ,యువకులు ఈ నెల 27వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు 7893141797, ఆన్‌లైన్‌లో www.nacsindia.org అనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు. ఆమె కోరారు.

ఉత్తర ప్రదేశ్ లోని లఖ్ నవూ, హర్దోయి జిల్లాల్లో పీఎం మిత్ర మెగాటెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటును ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ఉత్తర ప్రదేశ్ లోని లఖ్ నవూ, హర్దోయి జిల్లాల్లో ప్రధాన మంత్రి మిత్ర మెగా టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేయడాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ఈ రోజు ఉత్తర ప్రదేశ్ లో పీఎం మిత్ర మెగా టెక్స్ టైల్స్ పార్కు ప్రారంభోత్సవం గురించి చేసిన ట్వీట్ ను పంచుకుంటూ, ప్రధాన మంత్రి వరుస ట్వీట్లలో పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ లో టెక్స్ టైల్స్ కు గొప్ప సంప్రదాయం ఉంది, పెద్ద మార్కెట్ ఉంది, వినియోగదారుల బేస్ ఉందన్నారు. ఇది కష్టపడి పనిచేసే నేత కార్మికులకు మరియు నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి నిలయం. లక్నో, హర్దోయి జిల్లాల్లో పీఎం మిత్ర మెగా టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు యూపీకి ఎంతో మేలు చేస్తుందన్నారు.

'ఉత్తరప్రదేశ్ లోని నా సోదర సోదరీమణులందరికీ ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. లఖ్ నవూ, హర్దోయ్ లలో పీఎం మిత్ర పార్కును ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మీ అందరికీ నా శుభాకాంక్షలు. "

దూలపల్లిలో 100 ఫీట్ల రోడ్డుకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన



హైదరాబాద్, ఏప్రిల్ 18: భవిష్యత్‌తరాలను దృష్టిలో పెట్టుకొని కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దూలపల్లి చౌరస్తా నుంచి బహదూర్‌పల్లి చౌరస్తా వరకు రూ.25 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న 100 ఫీట్లరోడ్డు విస్తరణ పనులను, కొంపల్లి అపర్ణ ఫామ్‌గ్రూప్స్ సెప్టిక్ ట్యాంక్ నుంచి దూలపల్లి కల్వర్టు అశోక్ అలా మైసన్ వరకు రూ.2.88 కోట్లతో చేపట్టనున్న ఎస్ఎన్‌డీపీ నాలా విస్తరణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.

హెచ్ఎండీఏ ప్రతిపాదించిన రూ.25 కోట్ల నిధులను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేయించారని ఈ సందర్భంగా వారు తెలిపారు. త్వరలోనే రూ.4 కోట్ల వ్యయంతో దూలపల్లి కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అపర్ణఫామ్‌గ్రూప్స్‌లో సుమారు 10 కాలనీలకు డ్రైనేజీ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కమిషనర్ శ్రీహరి, దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్ గరిశె నరేందర్‌రాజు, కౌన్సిలర్లు చింతల రవీందర్‌యాదవ్, పార్టీ యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, నాయకులు చింతల దేవేందర్‌యాదవ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

హైదరాబాద్, ఏప్రిల్ 18: ట్రాఫిక్ నిబంధనలు.. పాటించకపోతే జీవితాలు చెల్లాచెదురవుతాయి. అవగాహన లేకుండా డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకే ప్రమాదం. ఇటువంటి విషయాలపై చిన్నారులకు ట్రాక్స్ఎస్ సొసైటీ సంస్థ రైడ్ టూ సేఫ్టీ పేరుతో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వాహనాలతో వేగంగా దూసుకెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న విధానాలపై సభ్యులు అప్రమత్తం చేస్తున్నారు. బైకులు నడిపేటప్పుడు, ట్రాఫిక్‌లో వెళ్తున్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో నేర్పిస్తున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కల్పిస్తున్నారు. రాజధాని రహదారులపై ప్రమాదాలను నియంత్రించడంలో భాగంగా బైక్ రేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయొద్దంటూ విద్యాసంస్థలతో కలిసి ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి వరకు నగరంలోని 86 స్కూల్స్‌లో విద్యార్థులకు వర్క్‌షాపులు నిర్వహించారు. 10,500 హెల్మెట్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు.

అవగాహన కల్పిస్తున్నారు ఇలా..

రోడ్లపై ఇష్టారాజ్యంగా వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనదారులు గల్లీల్లో దూసుకెళ్లడం.. దుకాణాల ముందు కార్లు నిలుపడం, రద్దీ వేళల్లో ఫుట్‌పాత్‌లపై వాహనాలు నిలిపివేసి వెళ్లడం, కూడళ్ల వద్ద ఎడమ వైపు వెళ్లేవారికి దారివ్వకపోవడం వంటి గమనిస్తే పోలీసులకు సమాచారం అందించేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రమాదాలతో ఎంత మంది చనిపోతున్నారో షార్ట్‌ఫిల్మ్ రూపంలో ప్రదర్శిస్తున్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎప్పుడైన ప్రమాదాల బారిన పడ్డారనే వివరాలు సేకరించి వారి అనుభవాలను సైతం విద్యార్థులకు వివరిస్తున్నారు. పిల్లలు స్కూల్‌కు వెళ్లే సమయంలో సైతం బైకులపై వెళుతుంటే హెల్మెట్ ధరించాలని సూచనలు చేయడం లాంటి కార్యక్రమాలు తీసుకుంటున్నారు.

పిల్లలకు ట్రాఫిక్ పాఠాలు అవసరం

రోడ్డు ప్రమాదాల్లో యేటా వందల మంది చనిపోతున్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయకూడదు. చిన్ననాటి నుంచే పిల్లలకు ట్రాఫిక్ పాఠాలు నేర్పడం వారి భవిష్యత్తుకు మంచిది. స్కూల్స్‌కు వెళ్లేటప్పుడు రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నేర్పిస్తున్నాం. తల్లిదండ్రులకు సైతం రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యుల వేదన షార్ట్ ఫిల్మ్ రూపంలో ప్రదర్శిస్తున్నాం. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో వర్క్‌షాపులు నిర్వహిస్తున్నాం.

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
కవన కిరణాలు
తెలుగు సాహితీ సమాఖ్య
సెల్ : 90044 28159
ఆధ్వర్యంలో
కవన కిరణాలు మూడవ కవితా సంకలనం,
పి.పద్మావతి గారి 'అమృత ధారలు', 'దివిటీలు', 'జినేకా నామ్ జందగీ' (హిందీ)
మరియు
ఎం.వి.ఉమాదేవి గారి 'వనజ శతకం'
పుస్తకాల ఆవిష్కరణ
తేది : 29-04-2023 శనివారం, ఉ॥ 9.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు
వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్.
ముఖ్య అతిథి, ఆవిష్కర్త & పురస్కార ప్రదాత
డా॥ కె.వి.రమణా చారి గారు
ఐ.ఎ.ఎస్. (రి) తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు
శ్రీ శివ మంచాల గారు, వ్యవస్థాపక అధ్యక్షులు
గౌరవ అతిథి
శ్రీ బైస దేవదాసు గారు
నేటినిజం పత్రిక సంపాదకులు
విశిష్ట అతిథి
శ్రీ దేవానంద్ నాగెల్ల గారు
బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు, ముంబాయి
ఆత్మీయ అతిథులు
శ్రీ బి.సిహెచ్.వి.సుబ్బారావు గారు, (అశ్విని)
శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు, సినీ, టి.వి. గీత రచయిత
శ్రీ సాహిత్య ప్రకాశ్ గారు, సినీ, టి.వి. నటులు, న్యూస్ రీడర్
డా॥ దీపక్ న్యాతి గారు, సినీ దర్శకులు, నంది అవార్డు గ్రహీత
శ్రీమతి పి.పద్మావతి గారు, 'అమృత ధారలు', 'దివిటీలు' రచయిత్రి
సాహిత్య, సామాజిక, విశిష్ట సేవారత్న, జాతీయ పురస్కారం – 2023
పురస్కార గ్రహీత : శ్రీ బైస దేవదాసు గారు
(నేటినిజం పత్రిక సంపాదకులు)
అందరూ ఆహ్వానితులే

మల్కపేట రిజర్వాయర్, నిమ్మపల్లి ఎత్తిపోతల పనులను పూర్తిచేయాలి

-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): మల్కపేట రిజర్వాయర్, నిమ్మపల్లి ఎత్తిపోతల పనులను పూర్తిచేయాలని ఎమ్మెల్యే రమేష్ బాబు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

కోనారావుపేట మండలం ప్యాకేజ్ 9 మల్కపేట రిజర్వాయర్ ద్వారా వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి వేములవాడ మండలం చంద్రగిరి, జయవరం, లింగంపల్లి, మారుపాక, తిప్పాపురంలలో 5,601 ఎకరాలు, కొనారావుపేట మండలం ధర్మారం, కనగర్తి, కొలనూర్, పల్లిమక్త, మల్కపేట, మర్తన్నపేట, నాగారం, నిజామాబాద్ రామన్నపేట, సుద్దాలలో 25,694 ఎకరాలకు కొత్త ఆయకట్టు, స్థిరీకరణ పనుల పురోగతిపై ఇంజనీర్-ఇన్-చీఫ్ ఎన్. వెంకటేశ్వర్లు, కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు, ప్యాకేజీ 9 ఈఈ శ్రీనివాస రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. పనులు వచ్చే 40 రోజుల్లో పూర్తి చెయ్యడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.

'ఏపీకి జీరో రావడం జగన్‌కు సిగ్గు అనిపించలేదా?'

-మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ ఆవేదన

చిత్తూరు ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుల జాబితాలో ఏపీ కి ఒకటి కూడా దక్కకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే ఈ ఉత్తమ అవార్డుల ద్వారా ఏపీలో పంచాయతీ అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టలేదని తేల్చేశారని చెప్పారు. పక్క రాష్ట్రమైన తెలంగాణకు మొత్తం 13 అవార్డులు దక్కితే ఏపీకి జీరో రావడం సీఎం జగన్మోహన్ రెడ్డికి సిగ్గు అనిపించలేదా? అని ఆయన ప్రశ్నించారు. జాతీయస్థాయిలో జగన్మోహన్ రెడ్డి ఏపీ పరువు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 -19 మధ్యకాలంలో టీడీపీ హయాంలో ఏపీలోని పంచాయతీలకు బోలెడన్ని ఉత్తమ అవార్డులు వచ్చాయని గుర్తుచేశారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదల చేసిన 866 కోట్ల రూపాయల నిధులను వెంటనే పంచాయతీ ఖాతాలో జమ చేయాలి లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఢిల్లీ వరకు సర్పంచ్లందరూ పార్టీలకతీతంగా ఏకమై పోరాడుతామని తెలిపారు.

శుద్ధమైన నీటితో ఆరోగ్యం క్షేమం

-పతిమా ఫౌండేషన్ చైర్మన్ వికాస్ రావు

-జయవరంలో శుద్ధ జల కేంద్రంను ప్రారంభించిన వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శుద్ధ జల కేంద్రంను ఫౌండేషన్ నిర్వహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్-దీవ దంపతులు మంగళవారం ప్రారంభించారు. ఈనందర్భంగా శుద్ధ జల కేంద్రంనిప్రారంభోత్సవంకి విచ్చేసిన డాక్టర్ చెన్నమనేని వికాస్ దంపతులకు గ్రామ సర్పంచ్, పాలక వర్గం, మహిళలు మంగళ హారతులతో, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. శుద్ధ జల కేంద్రం ప్రారంభం అనంతరండాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ గ్రామస్థులు అందరూ కలిసి ఉండి వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శుద్ధమైన నీరు త్రాగడం ద్వారా అనేక జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చన్నారు.

గత రెండు ఏళ్ల నుండి ప్రతిమ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని, మహిళ సాదికారత కోసం గ్రామంలో కుట్టు మిషన్స్ అందజేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని సూచిస్తుంది. రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేసుకోవాలని, వ్యవసాయంకి సాంకేతిక జోడిస్తే బాగుంటుందని సూచించారు.

పొలం నుండి వినియోగదారుని మధ్య దళారు వ్యవస్థ లేకుండా చూసుకోవాలన్నారు. ఎంతో మంది గ్రామాలో ్లనిరుద్యోగు లుగా మిగిలిపోతున్నారని, వారి కోసం స్కిల్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం స్టార్ట్ చేసిందన్నారు. స్కిల్ డెవల్మెంట్ మెంట్ సెంటర్ ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ లెన్నో ఏళ్ళ క్రిత మే నాగారం, రాయికల్, అమ్మక్కపెట్ లో ప్రారంభం చేశారని గుర్తుచేశారు. జాబ్స్ తీసుకోవడం కాదు, జాబ్ ఇచ్చే స్థాయికి ఎదగాలని డా. బీర్ అంబేద్కర్ అలోచన విధానంతో నడవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూం భాగ్యమ్మ సత్యనారాయణ, ఉప సర్పచ్ సారా మహేష్ గౌడ్, కెడిసిసి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ కాంతారావు, ఎంపిపి బండ మల్లేశం, వైస్ ఎంపిపి జక్కుల తిరుపతి, మాజీ సర్పంచ్లు,వార్డ్ మెంబర్లు, పరమేశ్ బృందం, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో గ్రాఫర్స్ ప్లినరీకి వెళ్లిన వేములవాడ ఫోటో గ్రాఫర్స్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ శిల్పకళ వేదికలో జరిగే ఫోటోగ్రఫి ప్లినరీ సమావేశానికి వేములవాడ ఫోటో గ్రాఫర్స్ మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫోటో గ్రాఫర్స్ సమస్యలు పరిష్కరించాలని, ఫోటో గ్రాఫర్స్ ని ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులు అందించాలని తదితర డిమాండ్ లతో ప్లినరీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, దీనినిరాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై, ఫోటో గ్రాఫర్స్ సమస్యలపై మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ ఫోటోగ్రాఫర్స్ సభ్యులు నరేష్, శ్రీనివాస్, వేణు, ప్రభాకర్, బాబు, నాగరాజు, సందీప్ తదితరులు వెళ్లారు.

విద్యాసంస్థల్లో క్రీడలు కీలకంగా మారాలి

- సాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఉన్నత విద్యా మండలి ద్వారా కృషి జరగాలని సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రికి సూచించారు. మంగళవారం సాట్స్ కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ లింబాద్రిని సాట్స్ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం సాట్స్ ఛైర్మన్, ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ ఛైర్మన్ సమావేశం అయ్యారు. ప్రభుత్వ మరియు ప్రయివేట్ డిగ్రీ, పీజీ విద్యాసంస్థల్లో క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి చేపట్టాల్సిన కార్య క్రమాలపై చర్చించారు. అలాగే పాఠ్యాంశాల్లో క్రీడలను సిలబస్‌గా పొందుపర్చాల్సిన అవసరముందని, ఆ దిశగా సాట్స్ / ఉన్నత విద్యా మండలి సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు.

23 న విశ్వేశ్వరయ్య భవన్‌లో బీసీ జర్నలిస్టుల సమ్మేళనం...

- విజయవంతం చేయండి బిసి సమాజ్ విజ్ఞప్తి...

హైదరాబాద్ ఏప్రిల్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 23న ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్ లో నిర్వహించే తెలంగాణ బీసీ జర్నలిస్టు సమ్మేళనం జయప్రదం చేయవలసిందిగా బిసి సమాజ్ నాయకులు కోరారు. యూనియన్లకు, పార్టీలకతీతంగా సంబంధం లేని వేదికగా బీసీ సమాజ్ ఉంటుందని వారు తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలను ఒక్కొక్కటిగా బలోపేతం చేస్తున్నామని, దానిలో భాగంగా జర్నలిస్టులను కూడా బలోపేతం చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంత కీలకమన్నదని అందరికీ తెలిసిన విషయమేనని సమాజ్ నాయకులు వివరించారు. అదే క్రమంలో సమస్యల పరిష్కారం కోసం అందర్నీ కలుపుకొని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి బీసీ జర్నలిస్టుకు అండగా ఉండేందుకు ఒక ప్రణాళిక రచించుకొని బీసీ సమాజ్ ముందుకు వెళ్తున్నదని వారు తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రతి బీసీ జర్నలిస్టుకు భద్రతా, భరోసా, భవిష్యత్తు ఉండాలన్న ఆకాంక్షతోనే ముందుకు సాగుతున్నామని, బీసీ జర్నలిస్టులు అందరూ ఈ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఓటు మనదే, సీటు మనదే, రాజ్యాధికారం మనదే అన్న దిశగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులను ఏ విధంగా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో, అదే స్థాయిలో మరో బిసి ఉద్యమాన్ని రాష్ట్రంలో చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొందరు పెత్తందార్లు వారి అవసరాలకు బీసీలను వాడుకొని, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, బీసీలను అనగతొక్కున్నారని వారు వాపోయారు. మన రాజ్యాధికారాన్ని మనం సాధించుకుందామని, ఈ దిశగా బిసి జర్నలిస్టులు కూడా ఈ ఉద్యమంలో పాల్గొని బీసీ నాయకులను అసెంబ్లీకి పంపిద్దామని మన వాటాను మనం అడుక్కోవడం కాకుండా మన వాటాను మనం సాధించుకుందామని ఈ సందర్భంగా సమాజ్ నాయకులు స్పష్టం చేశారు.

గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

-డాక్టర్ గోలి మోహన్

-మృతుడి కుటుంబానికి గోలి మోహన్ పరామర్శ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం భీమవరం మండలం ఈదులింగంపేట గ్రామంలో ఇటీవల దుబాయిలో చనిపోయిన చింతకింది సతీష్ కుటుంబాన్ని డాక్టర్ గోలి మోహన్ మంగళవారంపరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ కుటుంబ పెద్దయిన సతీష్ లేకపోవడం ఆ కుటుంబానికి తీరనిలోటని అన్నారు. మృతుడి భార్య మనుశ్రీ చిన్న వయసులో భర్తను కోల్పోవడం చాలా బాధాకరమని, బాధిత కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. మనుశ్రీ ఉపాధికి ఏదైనా మార్గం చూపుతానని తెలియజేశారు. తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం మనశ్రీకి రేషన్ కార్డు లేదని తెలుపగానే వెంటనే ఎమ్మార్వోతో మాట్లాడి, రేషన్ బియ్యం వచ్చే విధంగా సహకరించాలని ఎమ్మార్వోను కోరారు. ప్రభుత్వం బాధిత నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే వేములవాడ నియోజకవర్గంలోని గల్ఫ్ బాధిత కుటుంబాలతో ఒక సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యలు తెలుసుకుని బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా గాని, అక్కడ కంపెనీల పరంగా గాని అందాల్సిన సహాయం చేయుటకు ఒక లీగల్ టీంతో ఏర్పాటు చేసి, వారికి న్యాయం కలిగేలా చూస్తానని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఎవరైనా గల్ఫ్ వెళ్ళేటప్పుడు అక్కడ కంపెనీలు మంచివా లేక బోగస్ వా అని తెలుసుకునుటకు ఒక కార్యాలయం ఏర్పాటు చేసి , నకిలీ వీసాలు అరికట్టగలుగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, గంగారెడ్డి మల్లారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



చార్మినార్ నుంచి గోల్కండ వరకూ చారిత్రక పరుగు

హైదరాబాద్, ఏప్రిల్ 18:ప్రపంచ వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ 18వ తేదీ) పురస్కరించుకుని చారిత్రక నగరమైన హైదరాబాద్ వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంతో పాటుగా నగర వాసుల నడుమ ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కెఎన్ఆర్ ఈవెంట్స్ మరియు డెక్లథాన్‌తో కలిసి హైదరాబాద్‌లోని చాపల్ రోడ్‌లోని ఉదయ్ ఓమ్ని హాస్పిటల్ ఫర్ ఆర్థోపెడిక్స్ అండ్ మల్టీస్పెషాలిటీ 10 కె హిస్టారికల్ రన్‌ను చార్మినార్ నుంచి గోల్కండ వరకూ నిర్వహించింది.

తెలంగాణా టూరిజం శాఖ పూర్వ ఛైర్మన్ శ్రీ ఉప్పాల శ్రీనివాస్ గుప్తా, ఈ రన్‌కు ఉదయం ఆరు గంటలకు చార్మినార్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. గోల్కండ వరకూ జరిగిన ఈ రన్‌లో హైదరాబాద్ యొక్క మహోన్నత వారసత్వంను వెల్లడించే ప్రయత్నం చేశారు.

తుంటి, కీళ్ల స్పెషలిస్ట్ డాక్టర్ ఉదయ్ ప్రకాష్, ఈ రన్‌లో పాల్గొనడానికి ప్రత్యేకంగా కోయంబత్తూరు, పూనె తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది రన్నర్లకు మెడల్స్ అందించారు. స్వయంగా గోల్ఫర్ మరియు బైకర్ అయిన డాక్టర్ ఉదయ్ ప్రకాష్, ఈ రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తమ ఫిట్‌నెస్ ప్రయాణం కొనసాగించాల్సిందిగా సూచించారు.చీఫ్ స్పైన్ స్పెషలిస్ట్, డాక్టర్ రాఘవ దత్ ములుకుంట్ల నేటి రన్‌లో పాల్గొనడంతో పాటుగా ఆరోగ్యవంతమైన జీవనశైలి ఆవశ్యకతను వెల్లడించారు.

"ఓ సానుకూల కారణం కోసం సమాజం ఏకం కావడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. అత్యద్భుతమైన ఈ కార్యక్రమానికి స్పాన్సర్‌లుగా వ్యవహరించినందుకు గర్వంగా ఉంది. మరింత మంది తమ ఆరోగ్యం , సంక్షేమం కోసం ప్రాధాన్యతనివ్వడంలో ఈ కార్యక్రమం స్ఫూర్తి కలిగించనుంది" అని అన్నారు. ఈ రన్ తరువాత గోల్కండ కోట వద్ద రన్నర్లు రుచికరమైన అల్పాహారం ఆస్వాదించారు.

గత 48 సంవత్సరాలుగా, ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ ఆరోగ్యవంతమైన జీవనశైలిని ఫిట్‌నెస్ ద్వారా ప్రోత్సహిస్తుంది. అయితే ఈ సారి హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వ వైభవమూ చాటి చెప్పింది.

డబుల్ బెడ్ రూం, రోడ్ల వెడల్పు, బస్టాండ్ పనుల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలి-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో 1200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రోడ్ల వెడల్పు, నూతన బస్టాండ్ పనులపై ఎమ్మెల్యే రమేష్ బాబు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగామొదటి దఫాలో 1200 ఇండ్లకు స్థలం, లబ్ధిదారుల ఎంపికకు రంగం సిద్ధం చేయాలని అన్నారు.

రోడ్ల వెడల్పు, నూతన బస్టాండ్ కార్యక్రమాలకు సంబంధించిన సంపూర్ణ నివేదిక పూర్తి చేయాలని అన్నారు. వచ్చే 15రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి, ఆర్డీవో పవన్ కుమార్, జిల్లా హౌసింగ్ ఇంచార్జీ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సిరిసిల్ల టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, ఎమ్మార్వో రాజిరెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈ శాంతయ్య, వాడా ఎస్టేట్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక పట్టివేత

-నలుగురు నిందితుల అరెస్ట్, రెండు ఇసుక లోడ్ వాహనాలు, ట్రాక్టర్ స్వాధీనం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశమ్ ప్రతినిధి ముస్తాబాద్ మండలంలోని రాంరెడ్డిపల్లె గ్రామ శివారులో గల సోలార్ ప్లాంట్ వద్ద అక్రమంగా ఇసుకను లోడ్ చేసి సిద్దిపేటకు తరలించుటకు సిద్ధంగా ఉన్న మిని టిప్పర్, ఇసుక లోడ్ చేసిన ట్రాక్టర్ డోజర్ ను మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని, తగు చర్య గురించి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లోఅప్పగించారు. ఇసుకను తరలిస్తున్న నలుగురు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మారుతి మాట్లాడుతూఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇసుక రవాణానాకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబడినవారిలో భూక్యా గురుబాబు (మినీ టిప్పర్ ఓనర్ (టీఎస్12యూసీ4693) ట్రాక్టర్ డోజర్ ఓనర్టీఎస్23ఎ0366),కోదాటి రజనీకాంత్ (మినీ టిప్పర్ టీఎస్12యూసీ4693) మినీ టిప్పర్ డ్రైవర్, ఆలకుంట నవీన్, ట్రాక్టర్ డ్రైవర్ (టీఎస్23డీ0586), మూడపల్లి రాజు, ట్రాక్టర్ ఓనర్ (టీఎస్23బి4693)ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఉన్న సిబ్బంది తిరుపతి, రాజేష్అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, విజయ్ సారది ఉన్నారు.

రంగస్థల కళాకారుడి కుటుంబానికి ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18: (నేటినిజం ప్రతినిధి): ఎల్లారెడ్డిపేట మండల సాంస్కృతిక కళా సంస్థల సభ్యుడు, రంగ స్థల కళా కారుడు ఎల్లయ్య గౌడ్ గుండె పోటుతో మరణించాడు.

ఈ సందర్భంగా ఎల్లయ్య గౌడ్ కుటుంబాన్ని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించి, ఎల్లయ్య ఆత్మ శాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించారు.

అనంతరం వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

ఈకార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పొచేట్టి, సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, సమాఖ్య . ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వీర్లపెల్లి కిసన్, జంగ రాంరెడ్డి,ఎల్లారెడ్డిపేట మండల కమిటీ సభ్యులు కదిరే చంద్ర గౌడ్, రామ గౌడ్, పి నర్సయ్య, ఓ లక్ష్మి నారాయణ, కె అంజగౌడ్, కె రామ చంద్రం, పి దేవయ్య, బాను, శ్రీనివాస్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్3ఎన్2 , ఫ్లూ యొక్క మూడు ఇతర ఉత్పరిణామాలు, వాటి సమస్యలను అధిగమించడంలో సహాయపడనున్న 4?ఇన్?1 ఫ్లూ వ్యాక్సినేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 18: ఐసీఎంఆర్ ఇటీవల కాలంలో విడుదల చేసిన నివేదికల ప్రకారం హెచ్3ఎన్2 వైరస్ కారణంగా సంభవిస్తున్న ఫ్లూ దేశంలో వేగంగా విస్తరిస్తుంది. ఈ వైరల్ ఉత్పరివర్తనం (స్ట్రెయిన్) కారణంగా దీర్ఘకాలపు అనారోగ్యం కలగడంతో పాటుగా ఇతర ఫ్లూ వైరస్‌ల కారణంగా వచ్చే అంటువ్యాధులతో పోలిస్తే హెచ్3ఎన్2 కారణంగా ఎక్కువ మంది హాస్పిటల్‌లో చేరాల్సి వస్తుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వ్యక్తులు న్యుమోనియా, బ్రాంకిటిస్, సీజర్స్ (మూర్ఛలు) వంటి వాటితో ఇబ్బంది పడవచ్చు. కొన్ని కేసులలో హెచ్3ఎన్2 ప్రాణాంతకంగా కూడా మారుతుంది. ఐసీఎంఆర్ డాటా వెల్లడించే దాని ప్రకారం, గత మూడు నెలల కాలంలో 10%కు పైగా ఎస్ఏఆర్ఐ రోగులు హాస్పిటల్ పాలయ్యారు. హెచ్3ఎన్2 రోగులకు ఆక్సిజన్ అవసరం పడుతుండటంతో పాటుగా 7%మంది రోగులకు ఐసీయు కేర్ కూడా కావాల్సి వస్తుంది.

ఇన్‌ఫ్లూయెంజా ఏ వైరస్‌కు ఉప రకం హెచ్3ఎన్2. ప్రతి సంవత్సరం సీజన్ మార్పుల సమయంలో ఇది వస్తుంది. వాతావరణంలో ఉష్ణోగ్రతల మార్పులు జరిగినప్పుడల్లా ఫ్లూ కేసులు పెరుగుతుండటంతో పాటుగా వేగంగా విస్తరిస్తుంటాయి. ప్రతి సంవత్సరం కొన్ని రకాల ఉత్పత్తివర్తనాలు ఇతర వాటికంటే వేగంగా విస్తరిస్తుంటాయి. హెచ్3ఎన్2 సహా అన్ని రకాల ఫ్లూ వైరస్‌లూ , ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు దగ్గినా, తుమ్మినా లేదా మాట్లాడినా ఇతరులకు వ్యాప్తి చెందుతుంటాయి. ఇవి ఈ వైరస్ బారిన పడని వ్యక్తులు ఈ వైరస్ ఉన్న ఏదైనా వస్తువును తాకినా లేదంటే ఉపరితలాలను ముట్టుకుని తమ నోరు లేదా ముక్కు తాకితే వారు కూడా ఈ అంటువ్యాధి బారిన పడే అవకాశాలున్నాయి.

హెచ్3ఎన్2 మరియు ఇతర ఫ్లూ వైరస్‌ల బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్న వ్యక్తులలో ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలు ముందుంటారు. వీరితో పాటుగా వయసు మీద పడిన పెద్దలు, గర్భవతులు, అలాగే మధుమేహం, అస్తమా, మూత్రపిండాల వ్యాధులు, గుండె వ్యాధులు వంటి దీర్ఘకాలిక లక్షణాలున్న వ్యక్తులు కూడా ఈ వైరస్‌ల బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. ఈ ఫ్లూ ఇన్‌ఫెక్షన్స్ ప్రధాన లక్షణాలలో జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం , ముక్కు దిబ్బడ మరియు తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటివి ఉంటాయి.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.